01ATP08F_01ATP08F.qxd 08-05-2024 PM 11:55 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 09 మే 2024 పేజీలు : 08

# పెనుకొండలో విజేత అయ్యేదెవరో..

## - ఇద్దరు మహిళా అభ్యర్థుల మధ్య ఢీ అంటే.. ఢీ



వైకాపా అభ్యర్థి ఉషాశ్రీ చరణ్



టిడిపి అభ్యర్థి సవిత

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ స్థానంలో టిడిపి అభ్యర్థిగా సవిత, వైసీపీ అభ్యర్థిగా మంత్రి ఉషాశ్రీ చరణ్ బరిలో ఉన్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా నరసింహప్ప బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ వైసీపీ, టిడిపి మధ్య ఢీ అంటే ఢీ అన్న రీతిలో నెలకొంది. పెనుకొండ శాసనసభ స్థానంలో గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం, పరిగి, పెనుకొండ రూరల్ మండలంతోపాటు పెనుకొండ పట్టణం ఉంది. ఎక్కువగా గోరంట్లలో ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో 2,35,986 మంది ఓ టర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 1,18,030 మంది, పురుషులు 1,17,957 మంది ఉన్నారు. ఇం దులో పెనుకొండ పట్టణంలో 22,138 మంది, పెనుకొండ రూరల్‌లో 23,075 మంది, సోమందేపల్లిలో 39,273 మంది, గోరంట్లలో 64,432 మంది, రొద్దంలో 40,568 మంది, పరిగిలో 46,500 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో కురుబ, వాల్మీకి సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. పెనుకొండ పట్టణంలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె ఎస్.సవిత ఎన్నికల బరిలో నిలిచింది. వైసీపీ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్ ఎన్నికల బరిలో నిలిచింది. గత ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి గెలుపొందిన ఉషాశ్రీ చరణ్‌కు ఈ ఎన్నికల్లో పెనుకొండ శాసనసభ స్థానం టికెట్ ఇచ్చారు. ఇటు వైసీపీ, అటు టిడిపి అభ్యర్థులు కురుబ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం. పెనుకొండ టిడిపి టికెట్ కోసం సవిత, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. పార్టీ కార్యక్రమాలు కూడా వేరువేరుగా చేస్తూ వచ్చారు. టికెట్‌ను సవితకు ఇవ్వడంతో బికె.పార్థసారథి వర్గీయులు టిడిపి, జెండాలను ఫ్లెక్సీలను అప్పట్లో కాల్చి వేశారు. ఆ తర్వాత హిందూపురం లోక్ సభ టిడిపి టికెట్‌ను బికె.పార్థసారథికి ఇవ్వడంతో ఆ పార్టీలో గ్రూపు రాజకీయాలు సర్దుమనిగాయి. టిడిపి గెలుపే ధ్యేయంగా ఇటు సవిత, అటు బికె.పార్థసారథి పని చేస్తుండటంతో అక్కడ పార్టీలో కొంత జోష్ కనిపిస్తోంది. బికె.పార్థసారథికూడా పెనుకొండ నియోజకవర్గం కావడంతో టిడిపి అభ్యర్థికి ప్లస్‌పాయింట్‌గా మారింది. టిడిపి అభ్యర్థి సవిత మొద టి నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ఓ ఏడాది నుంచి అన్నా క్యాంటీన్ నిర్వహించడం, టిడిపి ఎన్నికల మేనిఫెస్టో తమ విజయానికి మిగతా 8 లో...

# గెలిచిన రెండుసంవత్సరాల్లో బీటీపి కాలువ,రోడ్లు పనులు పూర్తిచేస్తా అమిలినేని సురేంద్రబాబు

### - సాగునీరువస్తే రైతులు భూలుల్లో బంగారం పండిస్తారు - గెలిచిన ఎనిమిది నెలల్లో రోడ్ల రూపురేకలు మారుస్తా - యువతకు ఉపాధి అందించి నిరుద్యోగులు లేకుండా చూస్తా



రోడ్డుషోలో మాట్లాడుతున్న అమిలినేని

**బ్రహ్మసముద్రం మే 08 ప్రభాతవార్త,**

తెలుగుదేశంపార్టీ గెలిచిన రెండు సంవత్సరాల లో భైరవానితిప్ప ప్రాజెక్టు కాలువ పనులు పూర్తిచేసి,ప్రతి మండలంలో రోడ్లు పూర్తిచేస్తానని జనసేనా.బీజేపి, తెలుగు దేశంపార్టీ ఉమ్మడి అభ్యర్తి కళ్యాణదుర్గం ఎంయల్ఎ అభ్యర్తి అలిమినేని సురేంద్ర బాబు అన్నారు. బుధవా రం మండంలోని ముప్ప లకుంట, పిల్లలపల్లి, సుగేపల్లి, కొండాపురం, కోనాపురం, ఎర్రగొండా పురం, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో రోడ్డుషోలో పాల్గొన్న అలిమినేని సురేంద్రబాబుకు కార్యక ర్తలు,నాయకులు ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. రోడ్డుషోలో ప్రజలు ఉత్సాహంతో నృత్యాలుచేస్తు ప్రచారం నిర్వహించారు ప్రచా రంలో సురేంద్రబాబు మాట్లాడుతూ బ్రహ్మస ముద్రం మండంలో భూములువున్న రైతులకు సాగునీటి కష్టాలను చూసాను రైతులదగ్గరవున్న భూములకు సాగునీరు అందిస్తే బంగారం పండిస్తారు నేను గెలిచిన నామెదటి అక్ష్యంగా బ్రహ్మసముద్రం రైతులకు సాగునీరుఇచ్చే జీవనాడి అయిన బీటీపికి సాగునీరు అందించే కాలువప నులు పూర్తిచేసి రైతుల కళ్ళల్లో అనందాలు చూడడమే నామెదటి లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు.కళ్యాణదుర్గంలో అత్యంత వెనుకబడిన మండలం బ్రహ్మసముద్రం ఏగ్రామా నికి వెళ్ళాలన్నా సరైన రోడ్లులేవు నేనుగెలిచిన 8నెలల్లో రోడ్లు వేస్తానని అన్నారు.యువతకు మహిళలకు ఉపాధిలేక పొట్టచేతపట్టి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు ఇలాంటి పరిస్థితి లేకుండా యువతకు మహిళలకు ఉపాధి అందించాలన్నదే నాలక్ష్యంఅని అన్నారు.గడిచిన 5 సంవత్సరాలలో పంచాయితీల అభివృద్ధి జరగకుండా మిగతా 8 లో...

# టిడిపి అధినేత చంద్రబాబునే బురిడి కొట్టించిన గుమ్మనూరు జయరాం

### - పార్టీ చేరికలో విజయం..సీటు వచ్చాక విశ్వరూపం - డబ్బులు లేక గుమ్మనూరు గిలగిల - తమను పట్టించుకోలేదని కార్యకర్తల ఆక్రోశం



గుమ్మనూరు జయరాం

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో**

గుంతకల్లు టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు నియోజకవర్గంలో సొంత పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వ్యతిక్తమవుతోంది. గుమ్మనూరు జయరాం వ్యవహార శైలి నాయకులకు నచ్చడం లేదు. పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, పార్టీ కార్యకర్తలకు భోజనాలు, రవాణా విషయంలో స్పందించడం లేదని ఆరోపణన్నాయి. పార్టీ అధినేత వద్ద ఎన్నో హామీలు ఇచ్చి టికెట్ తెచ్చుకున్న తర్వాత ఎన్నికల్లో నిధులు ఖర్చు పెట్టడం లేదని, డబ్బులు లేవని చేతులు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికలకు మందు టెకెట్ల కోసం అభ్యర్థి గుమ్మనూరు జయరాం ప్రదర్శించిన వ్యూహంలో రాజకీయ పార్టీల అధినేతనే బురిడి కొట్టించారు. టికెట్టు దక్కించు కోవడానికి సర్వే సంస్థలు, ఇన్‌చార్జ్‌లను లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. సర్వేలను తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది, టికెట్లు దక్కితే 30 కోట్లు, 20 కోట్లు ఇస్తాం, ఖర్చు పెడతామంటూ పార్టీ అధినేత వద్ద అరచేతిలో స్వర్గం చూపించి టికెట్లు దక్కించుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసి సబి.ఫాం చేతికి అందాక కోట్లు లేవు లక్షలు లేవు, మరో ఐదు రోజుల్లో పోలింగ్ జరగాల్సి ఉండగా ప్రధాన పార్టీల అభ్యర్థులు కోట్లు మాట దేవుడెరుగు డబ్బులు తీయడం లేదంటూ ద్వితీయ శ్రేణి నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రచార రాజకీయ పార్టీల అధినేతలు ప్రస్తుత పరిస్థితు లలో కలవరపడుతున్నారు. ఏమి చేయాలో అర్థం కాక తలలు పట్టుకున్నారనే ప్రచారం జరుగు తోంది. కోట్లు ఖర్చు చేస్తామంటూ గొప్పలుచెప్పిన అభ్యర్థులు ఎ వరికి వారు మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీల అభ్యర్థులు తొలిసారి పార్టీ అధినేత లనే బురిడి కొట్టించారు అంటే రేపు గెలిస్తే ప్రజలను ఎంత మాయ చేస్తారో అంటూ నేతలు చర్చించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధి నేత చంద్రబాబునా యుడు సమక్షంలో గుమ్మనూరు జయరాం వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న విషయం విధితమే అయితే గుంతకల్ అభ్యర్థి గుమ్మనూరు జయరాంని ప్రకటించినప్పటి నుంచి రోజురోజుకు వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ ఎత్తున వలసలు ఎక్కువవుతున్నాయి. ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు గెలిచే అవకాశం లేనందున వైసీపీ గుమ్మనూరు జయరామ్‌ని పక్కన పెడితే టిడిపి అధిష్టానం పక్కన చేర్చుకుని గుంతకల్లు ఎమ్మెల్యే టికెట్ కట్టపెట్టడంపై స్థానిక నేతలు అంటి అంటనట్లుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని చోట్ల పూర్తిగా సీనియర్లు సహకరించలేదు. ఆలూరు లో మంత్రిగా గుమ్మనూరు జయరాం చేసిన అరాచకా లు, గంజాయి, పేకాట, కర్నాటక మద్యం, రౌడీ యిజంపై సామాజిక మాధ్యమాలు, పత్రికల్లో కథనాలు రావడంతో ఆలూరు జయరాం గురించి గుంతకల్లుప్రజలు మిగతా 8 లో...

# పోలేపల్లి చెక్‌పోస్టువద్ద 19,72,500 నగదు సీజ్ చేసిన యస్ఐ



సీజ్‌చేసిన డబ్బును చూపుతున్న యస్ఐ

**బ్రహ్మసముద్రం మే 08 ప్రభాతవార్త,**

మండంలోని పోలేపల్లి చెక్‌పోస్టువద్ద సెబ్‌పోలీ సులు చెళ్ళికెరనుండి రాయదుర్గంకు ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై రూ 19,72,500 లక్షలు తరలిస్తుండగా సెబ్‌పోలీసులు నగదును స్వాదీనంచేసుకొని యస్ఐ పరశురాముడు,విఅర్ఓ లక్ష్మన్న చెక్‌పోస్టు సిబ్బంది నగదును సీజ్‌చేసి ఉన్నతాదికారులకు అప్పగించినట్టు తెలిపారు.ఎన్నికలవేళ ఇంతమెత్త ంలో నగదు పట్టుపడినా ఈ డబ్బు పార్టీ ప్రలోభాలకు సంభందించిన డబ్బుఅని ప్రజలు విమర్శిస్తున్నారు.

# అధికారుల అండ..దోపిడీ కాండ..!

### - మాన్యాల్లో తవ్వకాలు..అడ్డుకోని అధికారులు - ఎన్నికల విధులను సాకుగా చూపి చోద్యం చూస్తున్న అధికారులు



చందన-యాడికి మధ్యలో గుట్టపై గోతులు తవ్వుతున్న జేసీబీ

**తాడిపత్రి, మే 8, ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నియమావళిని అమల్లోకి తేవడంతో కొందరు అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. లీనమయ్యారు. యాడికి మండలంలో ఎన్నికల హడావుడి మొదలై రాజకీయ నాయకులు, అధికారులంతా ఎన్నికల విధుల్లో నిమగ్నమవగా అక్రమ మట్టి తవ్వకం దారులు కొండలను తవ్వి అక్రమంగా మట్టిని తరలించే పనిలో కార్యకర్తలు తమ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. దీంతో అధికారులకు ఈ అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేసేవారు కూడా లేకుండా పోయారు. ఇదే అదనుగా తీసుకొని అధికారుల అండతో కొంతమంది మట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. పట్టపగలే మిగతా 8 లో...



మాన్యంలో జోరుగా సాగుతున్న మట్టి తవ్వకాలు..!

# నేడే కళ్యాణదుర్గంకు సిఎం వై.ఎస్.జగన్ రాక

## - సిఎం సభ విజయవంతానికి వైసీపీ నేతలు భారీ సన్నాహాలు



**కళ్యాణదుర్గం, మే 8 ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారం ముగింపు నాలుగురోజులే ఉన్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గంకు వస్తున్నా రు. కళ్యాణదుర్గం వైసీపీఅభ్యర్థి తలారి రంగయ్య, అనంతపురం లోక్‌సభ వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ మద్దతుగా సిఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు రోడ్డులో ఏపి మోడల్ పాఠశాల ఎదురుగా హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటు చేశారు. జనంమెచ్చిన జనఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలో సిఎంసభను విజయవం తం చేసేందుకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వైసీపీ కార్యకర్తలను సమీకరిం చేందుకు నేతలు సన్నాహాలు చేస్తున్నారు. సిఎం సభను విజయవంతం చేసేందుకు ఎంఎల్ఏ అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్‌రెడ్డి, ఎంఆర్‌సి రెడ్డి, వైసీపీ నియోజకవర్గ నేతలు ఉమా మహేశ్వరనాయుడు, బోయ తిప్పేస్వామి తదితర నాయకులు సిఎం సభ విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.

**సిఎం సభను విజయవంతం చేయండి : తలారి రంగయ్య పిలుపు** - జననేత, సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో నవరత్నాల పథకాలతో వెలుగులు నింపిన పేదల పక్షపాతి, మనసున్న మహానాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈనెల 9వ తేది మధ్యాహ్నం 12గంటలకు కళ్యాణదుర్గం పర్యటనకు విచ్చేస్తు న్న సందర్భంలో కళ్యాణదుర్గం నియోజక వర్గవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పథకాలు అందుకున్న లబ్దిదారులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలని కళ్యాణదుర్గం అభ్యర్థి తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాల యంలో అయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ సంక్షేమ సామ్రాట్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలుచేసిన నవరత్నాల పథకాలను మరింతగా విస్తరించి పేదల బతుకులను మరింతగా అర్థికంగా బలోపేతం చేసేందుకు కొత్త మ్యానిఫెస్టో అంశాలను వివరించడంతో పాటు, ఈనెల 13వ తేది పెత్తందార్లకు, పేదలకు జరుగుతదున్న సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకతపై దిశ,నిర్దేనం చేస్తారన్నారు. అందుకే నియోజకవర్గవ్యాప్తంగా మండల కన్వీనర్లు, జడ్‌పిటిసి లు, ఎంపిపి లు, అనుభంద సంస్థల ప్రతినిధులు, సర్పంచులు,వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసముద్రంలా తరలివచ్చి జయప్రదం చేయాలని అభ్యర్థించారు.

# ఎన్నికలవేళ మరింత అప్రమత్తంగా ఉండాలి

### - ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం అవసరం - 2024 ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగమ్



కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల ప్రత్యేక అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 8 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికలు -2024 పోలింగ్ ఈ నెల 13న జరగనుందని, ఎన్నికల వేళ ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత అప్రమత్తంగా వుండాలని సాధారణ ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగమ్ ఆదేశించారు. బుధవారం అనంతపు రం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలపై వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు, ఎంసిఎంసి నోడల్ అధికారులు, తదితరులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలిసి సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగమ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేపట్టాల న్నారు. పోలింగ్‌కు నాలుగు రోజులు మాత్రమే సమయం వుండడంతో ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం వుండాలని సూచించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయలు అభ్యర్థులు వ్యయ ఖర్చు చేయాలని ఎన్నికల కమీషన్ సూచించడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయాలపై నిఘా వుంచాలన్నారు. రిజిస్టర్లలో ప్రతి ఖర్చు నమోదు చేయాలన్నారు. అభ్యర్థులు ఎక్కడైనా మద్యం, డబ్బు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టీములు మరింత జాగ్రత్తగా వుండాలన్నారు. యుపిఐ ద్వారా చిన్న చిన్న స్థాయిలో నగదు బదిలీ జరిగే అవకాశం వుందని అలాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం చాలా ఎక్కువగా వుంటుందని వాహనాల ద్వారా ఎలాంటి మద్యం, డబ్బు రవాణా కాకుండా సరిహద్దు దాటకుండా చూసుకోవాలన్నారు. సెబ్, పోలీసు అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వ హించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిగతా 8 లో...

# పారదర్శక ఎన్నికలు నిర్వహణలో సూక్ష్మపరిశీలకుల పాత్ర కీలకం

## - సాధారణ ఎన్నికల పరిశీలకులు అన్బుకుమార్





సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ అబ్జర్వర్, కలెక్టర్‌లు , సాయిఅరామంలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, మే 08, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కువినియోగించుకోవడంలో సూక్ష్మపరిశీలకుల పాత్ర కీలకమని శ్రీసత్యసాయిజిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు అన్బుకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం పుట్టపర్తిలోని సాయిఅరామం నందు సూక్ష్మపరిశీలకులు (మైక్రో అబ్జర్వర్ల) ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్ఓ కొండయ్య,గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, మాస్టర్ ట్రైనర్, కదిరి డిఎల్‌డిఓ సూర్యనారాయణ, ఎలక్షన్ డిటి మైనొద్దీన్ తదితరులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా అన్బుకుమార్ మాట్లాడుతూ, ఓటింగ్ రోజున ఆయా పోలింగ్ కేంద్రాల ఓటింగ్ రహస్యంగా, ప్రశాంతంగా జరిగేలా ఓటరు మినహా, పోలింగ్ కేంద్రంలోకి మరెవరినీ అనుమతించరాదని, స్పష్టం చేశారు. హింసాత్మక సంఘటనలు జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారులకుసమాచారం మిగతా 8 లో...

# ఎన్నికల వేళ టిడిపి రాష్ట్ర పరిశీలకులు హనుమంతరాయచౌదరితో మంతనాలు

### - నియోజకవర్గవ్యాప్తంగా టిడిపి వర్గాల్లో అసక్తికర చర్చలు - అభ్యర్థి అమిలినేనితో కలసి పనిచేయాలని సూచన - ఫలించని మంతనాలు-కుదరని సయోధ్య



మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరిని కలసిన టిడిపి అధిష్టాన ప్రతినిధులు కోవెలపూడి రవీంద్ర,విశ్రాంత ఐఎఎస్ అధికారి లక్ష్మినారాయణ తదితరులు

**కళ్యాణదుర్గం, మే 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికలు వేగంగా సమీపిస్తున్న నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా అసంతృప్తులను బుజ్జగించి అభ్యర్థుల గెలుపులో అందరినీ కలుపుకుని పనిచేయాలనే సంకల్పించి నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమం తరాయచౌదరితో పాటు అయన కుమారుడు ఉన్నం మారుతిచౌదరిని కేంద్ర పార్టీ పరిశీలకులు జోన్-5 ఇన్‌చార్జి కోవెలపూడి రవీంద్రతో పాటు విశ్రాంత ఐఎఎస్ అధికారి లక్ష్మినారాయణలు కళ్యాణదుర్గం వచ్చి ఉన్నం క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది ఈ సందర్భంగా ఎన్నికలవేళ పార్టీ కోసం పనిచేయాలని సముదాయించినట్లు తెలుస్తోంది. ఉన్నం కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగానే ఇటీవల ఉన్నం మారుతిచౌదరికి రాష్ట్ర అధికారప్రతినిధి హోదా ఇచ్చినట్లు వివ రించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తు న్న అమిలి నేని సురేంద్రబాబును గెలిపించడంలో సహక రించాలని అధిష్టాన సందేశంగా సూచించి నట్లు తెలుస్తోంది. అయితే బుజ్జగింపులు, సమాదాయింపులతో సయోధ్య సాధ్యంకానట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలుగుదేశం పార్టీ అనేక సంస్కరణలు, గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకుని టిక్కెట్లు ఇవ్వడంలో కొందరు సీనియర్ నేతలకు టిక్కెట్లు మిగతా 8 లో...

**Format C-1**
**(for candidate to publish in Newspapers ,TV)**

**Declaration about criminal cases:**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **J.C.ASHMIT REDDY, D.No.15/1256, Sanjeeva Nagar, TADIPATRI-515411, Ananthapuramu District (A.P.)**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **Elections to ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY FROM 151-TADIPATRI**

*Name of Constituency : **151-TADIPATRI Assembly Constituency.**

I, **J.C.ASHMIT REDDY** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date (s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1 | Not Applicable | (FIR) Cr No. 405/2023 Tadipatri Town Police Station | U/s 188, 341, 353, r/w 34 IPC, 188: Disobedience to order duly promulgated by public servant, 341: Punishment for wrongful restraint, 353: Assault or criminal force to deter public servant from discharge of his duty, 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | (FIR) Cr No. 191/2023 Pedda Pappuru Police Station | 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | (FIR) Cr.No.4/2023 Anantapuram I Town PS | U/s 188,341 r/w 34 IPC 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 4. | PMLA Adjudicating Authority,New Delhi | FIR NO. ECIR/ HYZO / 33 / 2020 OA 685 / 2022 | 17 & 5, PMLA 2002 act Under the Prevention of Money Laundering Act.2002 1) Section 5: Attachment of property involved in money laundering 2) Section 17: Search and seized | Not Applicable | Not Applicable |
| 5 | PMLA Adjudicating Authority, New Delhi | FIR NO. ECIR/ HYZO / 33 / 2020 OA 1863 / 2022 PAO NO. 20 OF 2022 | 17 & 5, PMLA 2002 act Under the Prevention of Money Laundering Act.2002 1) Section 5: Attachment of property involved in money laundering 2) Section 17: Search and seized | Not Applicable | Not Applicable |
| 6 | Not Applicable | (FIR) Cr No.130/ 2023 PeddaPappuru Police Station | U/s 188,341 r/w 34 IPC 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 7 | Not Applicable | (FIR) Cr No.378/ 2022 Tadipatri Town Police Station | U/s. 147,148,307,506 r/w 149 IPC 147: Punishment for rioting 148: Rioting, armed with deadly weapons 307:Punishment for attempt to murder 506:Punishment for criminal intimidation 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object | Not Applicable | Not Applicable |
| 8 | Not Applicable | (FIR) Cr No. 850/ 2020 Tadipatri Town Police Station | U/s 47,148,506,307427 r/w 149 IPC, 3(1)(r), 3(1)(s), 3(2)(v) of SC/ST POA Act 147: Punishment for rioting, 148: Rioting, armed with deadly weapons, 506:Punishment for criminal intimidation 307:Punishment for attempt to murder 427: Mischief causing damage to the amount of fifty rupees 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object 3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s): punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place | Not Applicable | Not Applicable |

## విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న కూటమి నేతలు


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కూటమి నేతలు

**శెట్టూరు, మే 8 ప్రభాతవార్త**

మండలంలోని పెరుగుపాళెం ములక లేడు తిప్పనపల్లి మాకొడికి చెర్లోపల్లి, చిన్నంపల్లి, బొచ్చు పల్లి, లక్ష్మంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి అలాగే నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ప్రజలకు ఇచ్చిన 114 చెరువులకు నీళ్లు అందించే హామీ గురించి అలాగే రోడ్లు త్రాగునీరు ప్రజలందరికీ అందిస్తారని వివరించి సురేంద్రబాబుని అలాగే ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెరుగుపాళెం సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, మాజీ సర్పంచులు గురు ప్రసాద్, మఠ్రిస్వామి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, తెలుగు యువత నాయకులు ఖాదర్‌వలి, జనసేన మండల అధ్యక్షుడు రామలింగ, టి.సోమనాథ, బొజ్జప్ప, వీరభద్ర, వెంకటేషులు, కృష్ణారెడ్డి, ఈడిగ రామచంద్ర, లక్ష్మణ్, వీరుపాక్షి, శాంతప్ప, టిడిపి సీనియర్ నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు రామచంద్రారెడ్డి సమక్షంలో బీజేపిలో చేరిన ఎరడికెర వీరేష్‌గౌడ

**బ్రహ్మసముద్రం మే 08 ప్రభాతవార్త,**


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాపు రామచంద్రారెడ్డి

మండంలోని ఎరడికెరకు చెందిన కాంగ్రెస్ నాయకుడు వీరేష్‌గౌడ బుధవారం మాజి ఎంయల్ఎ కాపు రామచంద్రారెడ్డి బీజేపినేత సమక్షంలో బిజేపిలో చేరారు.బీజేపి సిద్దాంతాలుమెచ్చి దేశవ్యాప్తంగా ప్రదాన మంత్రి నరేంద్రమోడిగారి నాయకత్వంకు అకర్షితులై బిజేపిలోకి చేరినట్టు ఎరడికెర వీరేష్‌గౌడ తనతోపాటు 60 మంది అనుచరులతో బీజేపిలో చేరారు పార్టీలోకి చేరిన వారికి కండువాలువేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించిన కాపురామచంద్రారెడ్డి,బీజేపి అసెంబ్లీ కన్వినర్ ముప్పూరి దేవరాజు,కో కన్వినర్ గంగాధర్,సీనియర్ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టిడిపిలో చేరిన 23 వైసీపీ కుటుంబాలు


పార్టీలో చేరుతున్న వైసీపీ కుటుంబాలు

**కళ్యాణదుర్గం టౌన్, మే 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి వైసీపీకిచెందిన ఎలుగుకుటుంబం శ్రీనివాసులు, గోవింద, తిప్పేస్వామి, తిమ్మరాజు, భాస్కర్, గణేష్, ప్రశాంత్, కార్తిక్, చిదానంద, తిమ్మరాజు, ఆనంద్, రాజు, శశికల, లక్ష్మిదేవి, శాంతి, నాగేంద్ర, నాగవేణి, ఆదిలక్ష్మి, మంజునాథ్, తరుణ్‌సాయి, ఫజల్, గణేష్, అరుణ కుటుంబాలు కళ్యాణదుర్గం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఎ మ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు.

## వైసిపి అభ్యర్థి దీపికకు జన నీరాజనం

**హిందూపురం, మే 8 ప్రభాతవార్త**


రోడ్‌షోలో కురుబ దీపిక

వైసిపి హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి కురుబ దీపిక నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. బుధవారం మున్సిపాలిటీలోని 13,14,19,20,22 తదితర వార్డుల్లో జరిగిన రోడ్‌షో, ఇంటింటి ప్రచారానికి జనం నీరాజనం పట్టారు. 20వవార్డులో శ్రీరేణుక యల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్‌షోలో దీపిక మాట్లాడుతూ 40 ఏళ్లుగా టిడిపి గెలుస్తున్నప్పటికి హిందూపురం ఏమి అభివృద్ధి చెందిందో ఒకసారి ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. హిందూపురం కంటే ఇతర నియోజకవర్గాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలు ఓటు వేస్తున్న కనీసం స్థానికంగా వుండి సమస్యలు పరిష్కరించాలన్నది కూడా బాలకృష్ణ పట్టించుకోవడంలేదని విమర్శించారు. పిఎలతో పాలన చేస్తూ జనం సమస్యలు గాలికి వదిలేశారన్నారు. ఒకసారి హిందూపురం ప్రజలు అవకాశం ఇచ్చి స్థానికంగా వుండి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. రాష్ట్రంలో మరోసారి జగనన్న సిఎం కానున్నారని కావునా ఇక్కడ కూడా వైసిపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్, మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మిగతా 3లో...

## ఎమ్మెల్యే వైవిఆర్‌ను మరోసారి ఆశీర్వదించండి

### - మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

**గుంతకల్లు, మే 8 ప్రభాతవార్త**


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుమార్తె నైరుతిరెడ్డి

ఎమ్మెల్యే వై. వెంక టరామిరెడ్డిని మరోసారి ఆశీర్వ దించాలని ఎమ్మెల్యే కుమార్తె, మున్సి పల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం పట్టణంలోని 18వవార్డులో ఆమె వార్డు ఇన్‌చార్జ్ మాచర్ల శివ, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగనన్న ప్రభుత్వం మరోమారు అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కూటమి పేరుతో చంద్రబాబు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చంద్రబాబు వస్తే ఎత్తివేస్తారని చెప్పారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఇక్కడి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆచరణ కాని మాటలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వై.వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపిగా శంకర్‌నారాయణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**జోరుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం :** ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జోరు పెంచారు. బుధవారం రాత్రి మండలంలోని కసాపురం, దోసలుడికి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మరోమారు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## కురుబల సంక్షేమానికి కృషి

### - దీపిక, శాంతమ్మల హామీ


కనకదాసుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**హిందూపురం, మే 8 ప్రభాతవార్త**

మంచితనానికి మారుపేరైన కురుబల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపి అభ్యర్థి శాంతమ్మ హామి ఇచ్చారు. పట్టణంలోని పాండురంగనగర్‌లో ఉన్న శ్రీభక్తకనకదాసు కళ్యాణమండపంలో బుధవారం ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన కురుబల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో 1978లో కురుబ తిప్పేస్వామి ఎమ్మెల్యేగా పనిచేశారని ఆ తరువాత ఇన్ని సంవత్సరాలకు తనకు అవకాశం వచ్చిందని దీపిక పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. హిందూపురంలో 40 ఏళ్ల నుండి టిడిపి పార్టీ అధికారంలో వున్నా అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. రెండుమార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచి హైదరాబాద్‌లో వుంటూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. దీపికతో పాటు తనను కూడా కురుబలు ఆదరించాలని బోయ శాంతమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గని, కురుబ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ముదిరెడ్డిపల్లి కురుబ సంఘం అధ్యక్షులు శంకరప్ప, కౌన్సిలర్లు శివ, లక్ష్మీమహేష్‌గౌడ్, నాయకులు కురుబ అనిల్, సుబ్బు, భారతి, వాల్మీకి సంఘం యువనేత ఎంహెచ్ రామాంజి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నా గెలుపుతో ప్రతి ఇంటికి లబ్ది చేకూరుస్తా..

### - స్వామి పరిపూర్ణానంద

**హిందూపురం, మే 8 ప్రభాతవార్త**


మీడియాతో మాట్లాడుతున్న స్వామి

హిందూపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ మీడియా సమావేశం తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేశారు. స్వామీజీ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నా గెలుపు తరువాత హిందూపురం నియోజకవర్గంలో కుల మతాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి లక్ష రూపాయల లబ్ది చేకూర్చే విధంగా ప్రణాళికతో ముందుకు వస్తున్నానని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు సంబంధం లేకుండా ఈ లబ్ది చేకూర్చే విధంగా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. కేవలం రెండు సంవత్సరాల కాల వ్యవధిలో మాత్రమే ప్రతి ఇంటికి లక్ష రూపాయలు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ నెల 10న పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో దీనిపై ప్రజలకు స్పష్టత ఇస్తానని తెలిపారు. స్థానికంగా అందుబాటులో వుండి ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా వుంటానని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదీ నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం....

**రాయదుర్గం, మే 08 ప్రభాతావర్త:**


ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు

ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు పట్టణంలోని ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి నరసింహారెడ్డి, ఆలయ కమిటి అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన సోమవారం కళశ స్థాపన, స్వస్తి వాయనము, రక్షాబంధనం, 21న మంగళవారం సాయంకాలం 6.30గంటలకు ధ్వజారోహణ, సింహ వాహనోత్సవం, 22న సాయంకాలం సూర్యప్రభ వాహనోత్సవం, 23న శేష వాహనోత్సవం, 24న హనుమద్ వాహనోత్సవం, 25న ఉదయం 11.30నిమిషాలకు శ్రీవారి కళ్యాణోత్సవం మరియు సాయంకాలం గరుడ వాహనోత్సవం, 26న గజేంద్ర వాహనోత్సవం, 27న ఉదయం 11గంటలకు మడుగు తేరు మరియు సాయంకాలం 4గంటలకు బ్రహ్మరథోత్సవం, 28న పారాటోత్సవం, అశ్వవాహనోత్సవం, బాణాసంచా వేడుక, 29న ఉదయం 8గంటలకు వసంతోత్సవం మరియు కంకణ విసర్జన, చక్రస్నానము, సాయంకాలం మయూర వాహనోత్సవం, 30వ తేదీన రాత్రి 8గంటలకు సప్త ప్రాకారోత్సవం మరియు శయనోత్సవంతో స్వామివారి వేడుకలు ముగుస్తాయని వారు పేర్కొన్నారు. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## వైసీపీ మాజీ ఎంపిటిసి రమేష్ టిడిపిలోకి చేరిక...

**బొమ్మనహాళ్, మే 08 ప్రభాతవార్త:**


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ శ్రీనివాసులు

మండలంలోని దర్గావహోన్నూరు, గోనేహాళ్ గ్రామాల నుండి క్లస్టర్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి వాణి జగనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కేశప్పల ఆధ్వర్యంలో వైసీపీ నుండి భారీగా చేరికలు తెలుగుదేశం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సమక్షంలో చేరారు. వైసీపీ మాజీ ఎంపిటిసి రమేష్, వార్డు మెంబర్ అడివప్పల తో పాటు మరో 30కుటుంబాలు కాలవ శ్రీనివాసులు వారికి టిడిపి కండువాలువేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కూటమి సంక్షేమ పథకాలు మెచ్చుకొని టిడిపిలో చేరామన్నారు. వీరితోపాటు కొళగనహాళ్లి, కలుహోళ గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు టిడిపిలోచేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, సొల్లాపు రంబాబు, ముల్లంగి నారాయణస్వామి, కొత్తపల్లి మహేంద్ర, పయ్యావుల అనిల్, ఉప్పరహాళ్‌స్వామి, సోమనాథ్‌గౌడ్, కేసప్ప,ఆనంద్,డిఎల్ రామాంజినేయులు, నాగరాజు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 9 | Not Applicable | (FIR) Cr No.849/ 2020 Tadipatri Town Police Station | U/s 147,148,506,307 r/w 149 IPC, 3(1)(r), 3(1)(s), 3(2)(v) of SC/ST POA Act 147: Punishment for rioting, 148: Rioting, armed with deadly weapons, 506: Punishment for criminal intimidation 307:Punishment for attempt to murder 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object, 3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s): punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place, 3(2)(v):increases the punishment for certain offenses under the Indian Penal Code (IPC). The purpose of clause (v) is to punish people who commit offenses against members of Scheduled Castes or Scheduled Tribes | Not Applicable | Not Applicable |
| 10 | Not Applicable | (FIR)Cr No. 719/ 2020 Tadipatri Town Police Station | U/s 188 IPC 188: Disobedience to order duly promulgated by public servant | Not Applicable | Not Applicable |
| 11 | Not Applicable | (FIR) Cr No. 615/ 2020 Tadipatri Town Police Station | U/s 188 IPC, 51(b) of Disaster Management act 2005 (188: Disobedience to order duly promulgated by public servant, 51(b):Failure of an officer to perform the duty under the Act , without o lawful excuse, on conviction can be punishable Act) | Not Applicable | Not Applicable |
| 12 | Not Applicable | (FIR) Cr No. 545/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468,471, 120b r/w34 IPC & 179(2),182,190(2) of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating, 471:Using as genuine a forged document or lectronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 13 | Special Court for Trail of Criminal Cases relating to Elected M.Ps and M.L.A. Vijayawada | (FIR) Cr No. 544/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468, 471, 120(B) r/w 34 IPC &179(2),182,190(2) of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 14 | Not Applicable | (FIR) Cr No.272/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intentio | Not Applicable | Not Applicable |
| 15 | Not Applicable | (FIR) Cr No. 271/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,471r/w 34 IPC 420: Cheating and dishonestly inducting delivery of property 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 16 | Not Applicable | (FIR) Cr No.270/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 17 | Not Applicable | (FIR)Cr No. 269/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |

మిగతా 4లో...

## శింగనమల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐపిఎస్ అధికారులు


సిఐతో మాట్లాడుతున్న ఐపిఎస్ అధికారులు

శింగనమల, మే 8 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని శింగనమల పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎన్‌పిఏ హైదరాబాద్ నుంచి శ్రీమాధవ్ ఉపాధ్యాయ ఐపిఎస్ ప్రశాంత్‌రాజ్ ఐపిఎస్‌లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్‌తో మాట్లాడుతూ.. ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి తీసు కున్న చర్యలను అడిగి తెలుసు కున్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

## సంక్షేమ ప థకాలు కొనసాగాలంటే మరో సారి జగన్ ముఖ్యమంత్రి కావాలి

### - వైఎస్‌ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రవికుమార్‌నాయక్


ఎం.రవికుమార్ నాయక్

శింగనమల, మే 8 ప్రభాతవార్త
రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో సారి ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలంటే వైఎస్ ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం జగన్ అమలు చేస్తున్నసంక్షేమ పథకాలకు 60వేల కోట్లరూపాయలు నేరుగా డిబిటి ద్వారా ప్రజలకు అందిస్తున్నారని, చంద్రబాబునాయుడు చెప్పిన పథకాలకు దాదాపు 1.60 కోట్లు అవసరం అవుతాయని, ఇంత డబ్బు ఎక్కడ నుంచి తీసుకొచ్చి పెడతారని విమర్శించారు. ఉద్యోగస్తులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పేకల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయే పరిస్థితుల్లో ఉద్యోగులు కానీ, ప్రజలు కానీ లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ వీరాంజినేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రతీ పోలింగ్ కేంద్రంనకు ఒక అదనపు ఓపిఓను కేటాయించండి

అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త
ప్రతి పోలింగ్ కేంద్రానికి అదనపు మరో ఓపిఓను అదనంగా నియమించాలని అత్యవసర సమయంలో వేసవి కాలం, పోలింగ్ అధికారుల ఇతర అవసరాల కోసం రిలీవర్‌గా వీరు ఉ ప యోగపడతారని ప్రధాన ఎన్నికల అధికారికి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 48 గంటల సమయం పోలింగ్ విధుల్లో కొనసాగే క్రమంలో వేసవి కాలం, అనారోగ్యం, ఇతర అవసరాల కోసం రిలీవర్‌ను కేటాయి ంచాల్సిన అవసరం ఉందన్నా రు. అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఒకే సమయంలో జరగడం ఉద్యోగులకు కొంత ఒత్తిడి ఉంటుంది అని ఈ క్రమంలో అదనంగా ఒక ఓపిఓను కేటాయించి ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరగడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు..

**CHANGE OF NAME**
I. SHAIK SALMA D/o SHAFIULLA SAB MANIKYAM Residing Door No-5-8-58B, Rahamathpur, Beside LIC Office, Hindupur Post and Town Sri Satya Sai District A.P.-515201. Change My Name as From SHAIK UMMESALMA (OLD NAME) to **SHAIK SALMA** (NEW NAME), Hence forth I am being called as **SHAIK SALMA** for all purposes.

**CHANGE OF NAME**
I SHAIK SADIQVALLI S/O SHAIK MAHABOOB SAHIB Residing at D.No. 5-8-58B, Rahamathpur, Beside LIC Office, Hindupur Post and Town, Sri Satyasai Dist. A.P.-515201. Change of my name as from SADIQ (OLD NAME) TO SHAIK **SADIQVALLI** (NEW NAME) hence forth my name being called as **SHAIK SADIQVALLI** for all purposes.

## సొసైటీ సభ్యులు తప్పనిసరిగ కెవైసి చేయించుకోవాలి

బుక్కరాయసముద్రం మే 8 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆన్‌లైన్ అవుతున్న సందర్బంగ సొసైటీ సభ్యలందరు నేటి నుండి తప్పని సరిగ కెవైసీ చేయించుకోవాలని సింగిల్ విండో అద్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి బుదవారం విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ సొసైటీ సభ్యలందరు కెవైసీకి కావలసిన వివరాలు సొసైటీ గుర్తింపుకార్డు, ఆధారుకార్డు, పాన్‌కార్డు, రేషన్‌కార్డు, 1బి, పట్టాపాసుపుస్తకం, రెండు ఫోటోలు పైవన్నీ జిరాక్స్ కాఫీలు తీసుకొని సంబందిత సొసైటీ కార్యదర్శి ముస్తాఫాన్ కలవాలని తెలియజేశారు.

## జగన్‌రెడ్డిని అధికారంలో నుంచి దించుతాం

### - మే 13వ తేదిన సామాజిక విప్లవం చూస్తారు - ఏపి పెన్షనర్స్ పార్టీ హెచ్చరిక
### - ముగిసిన ఏపి పెన్షనర్స్ పార్టీ యాత్ర - దగ్గుపాటిని గెలిపించాలని పిలుపునిచ్చిన పెన్షనర్స్ పార్టీ
### - పెన్షనర్స్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు మేము నెరవేరుస్తాం.. దగ్గుపాటి



మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్



పోస్టర్లను విడుదల చేస్తున్న పెన్షనర్స్

అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త
ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వర్గం ఆగ్రహం ఎలా ఉంటుందో.. జూన్ 4వ తేది వచ్చే ఫలితాలు చూసి సీఎం జగన్‌కు తెలిసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ చేపట్టిన సుదీర్ఘ యాత్ర బుధశారంతో ముగిసింది. ఎన్డీఏ కూటమి అభ్య ర్థులను గెలిపించాలని డిసెంబర్ 17వ అనంతపురం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా సాగింది. 4700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న తర్వాత ఈ యాత్ర అనంతపు రంలోనే ముగిసింది. ఈ సందర్భంగా హోటల్ మాసినేనిలో వారు సమావేశమయ్యారు. అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపించా లని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ మద్దతు దగ్గుపాటికి ఉంటుందని, ఆయన అనంతపురం నగరంలో మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా అధ్య క్షులు సుబ్బరాయన్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన చంద్ర బాబును కాదని, గత ఎన్నికల్లో జగన్‌ను గెలిపించుకున్నందుకు తా ము ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సమ యానికి పింఛను, ఆర్థిక ప్రయోజనాలను చంద్రబాబు అందించారని, ఈసారి ఆయనకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలి పారు. ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యలపై ప్రశ్నించేందుకే ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ స్థాపిం చామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఒకటో తేదిన పింఛను ఇవ్వలేదని, కొన్ని నెలలు 18వ తేది వరకు పడలేదన్నారు.
దీని వల్ల వృద్ధాశ్రమాల్లో ఉండే కొందరు విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. కనీసం ఎన్నికల ముందు కూడా తమ సమస్యలు పరిష్కరించలేదన్నారు. మే 13వ తేది జగన్‌కు తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. మరోవైపు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ తనకు మద్దతు తెలిపినందుకు ప్రత్యేకంగా కృత జ్ఞతలు తెలిపారు. తాము అధికా రంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా ఉద్యో గ, ఉపాధ్యాయులకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్ ఒకటవ తేదిన జమ చేస్తామన్నారు. అలాగే న్యాయంగా వారికి రావాల్సిన బకాయిలన్నీ చెల్లిస్తా మన్నారు. తమ మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని స్పష్టంగా చెప్పామన్నారు.

## 4 శాతం రిజర్వేషన్‌కు ఎలాంటి ఢోకా లేదు

### - ఐదేళ్ల పాలనలో బిజెపితో అంటకాగింది జగనే - సీఏఏతోపాటు అనేక చట్టాలకు ఆయన మద్దతు పలికారు
### - జగన్‌మోహన్‌రెడ్డిని మైనార్టీలు ఎవరూ నమ్మవద్దు - మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ పిలుపు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త
ముస్లిం మైనార్టీలంతా టిడిపికి అండగా ఉన్నారన్న అక్కసుతో వైసీపీ వారిలో ఎన్డీయేకి వ్యతిరేకంగా విషపు బీజాలు నాటుతోందని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధశారం అనంతపురం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో ఆయన మైనార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు బిజెపితో అంటకాగి.. ఇప్పుడు టిడిపిపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తనపై ఉన్న 32 కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపి ఏం చెప్పినా వారు వంత పాడాలరన్నారు. పౌరస త్వ సవరణ చట్టం (సిఎఎ)తోపాటు బిజెపి మైనార్టీలకు వ్యతిరేకంగా తీసు కొచ్చిన అనేక చట్టాలకు అడగకపోయినా మద్దతు తెలిపారు. ఎంపిలు మిథు న్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు ఈ చట్టాలకు వంతపాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్‌ను విశ్వసించవద్దని మైనార్టీ వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయ కత్వం ఎంతో అవసరమన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు ఎలాంటి డోకా ఉండదని, ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రిజర్వే షన్లు తీసేస్తారంటూ కొంత మంది వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు మత ప్రాదికన రిజర్వేషన్లు ఇవ్వలేదని, పేదరికం, ఆర్థిక సామాజిక వెనుకబాటు తనం ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అంశం ఆర్టికల్ 16 ప్రకారం రాష్ట్ర పరిధిలో నిదని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు నాడు చంద్ర బాబు కాపాడారని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ముస్లిం రిజర్వేషన్లు న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని ఇగ్బాల్ హామీ ఇచ్చారు. అలాగే దుల్హాన్ పథకం, విదేశీ విద్య వంటి పథకాలకు మించిన పథకాలు వర్తింపజేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సి పల్ చైర్మన్ నూర్ మహ్మద్, మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతి నిధి ఫిరోజ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, మాజీ ఎంపిపి ఇస్మాం ఇల్, కార్పోరేటర్ జనబలం బాబా, ఐఎంఎం బాషా తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మరోసారి మరూరు నుంచి బంపర్ మెజార్టీ ఖాయం అనిపిస్తోంది..

### - తోపుదుర్తి కుటుంబంపై మీ ఆదరాభిమానాలకు ఏమి ఇచ్చి రుణం తీర్చుకోగలం - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి - మరాప్తాడు మండలం మరూరు గ్రామంలో భారీ జన సందోహం మధ్య తోపుదుర్తి నయనతారెడ్డి ఎన్నికల ప్రచారం



.ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, మే 8 ప్రభాతవార్త
రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి పార్టీకి ఓటు వేసి ఆదరించాలని తోపుదుర్తి నయనతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండలం మరూరు గ్రామంలో మండల నాయకులు, స్థానిక నాయకులు, మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబ ంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. రాష్ట్ర ప్రజల సం క్షేమం కోసం పరితపిస్తు వారి బాగోగులు గురించి ఆలోచించే వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉంద న్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు, ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి ఆలోచన చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంత మంది వద్దకు పోయేవారో గుర్తుచేసు కోవాలన్నారు. అదే వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీరంతా ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న పాలన స్వర్ణయుగం..

### - ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి జగన్ రుణం తీర్చు కుందాం - వైఎస్‌ఆర్‌సిపి వస్తేనే పథకాలు ఇంటికి వస్తాయి - ఎన్నికల సమయంలో ఆర్బాటాలు చేసే టిడిపిని నమ్మవద్దు - ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు ఎం.వీరాంజినేయులు, శంకర్ నారాయణ


మహిళకు మేనిఫెస్టోను వివరిస్తున్న వీరాంజినేయులు

శింగనమల, మే 8 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో స్వర్ణయుగ పాలన జరిగిందని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ రుణం తీర్చుకుందామని నియోకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుంచి మన ఊరికి మన వీర కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రజక కార్పోరేషన్ మీసాల రంగన్న, ఆర్టిసి రీజనల్ చైర్‌పర్స న్ మాల్యవంతం మంజుళలు కలిసి పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని వీరాంజినేయులు నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాలులు అర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్‌ఆర్‌సిపి సంకేతాన్ని వివరించారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇవిఎం మిషన్‌లో సీరియల్ నెంబర్ 3 వద్ద ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కల్లూరు మండల కేంద్రంలో నీలం సంజీవరెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా రాజుల కాలంలో రాజులు ప్రజలను పాలించే పాలనను స్వర్ణయుగం అంటారని, కానీ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలకు అందించిన పాలన కూడా స్వర్ణయుగ పాలన అన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గెలిచిన తర్వాత మరమ్మతులు చేసి రైతులకు తాగు, సాగు నీరు అందిం చారన్నారు. సాధారణ కార్యకర్త అయిన తనకు జగన్ టికెట్ ఇవ్వడం ఎంతో సంతో షకరమని, సీఎంకు రుణపడి ఉంటామని నా రాజకీయ ఎదుగుదలకు సహకరించిన ఎమ్మెల్యే పద్మమ్మకు, ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామా ల్లోకి టిడిపి, జనసేన, బిజెపిలు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. నియోజకవర్గంలో వైఎస్ ఆర్‌సిపి జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 18 | Not Applicable | (FIR)Cr No. 268/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 19 | Not Applicable | (FIR) Cr No. 172/ 2020 RIMS Kadapa Police Station | U/s 143, 341, 506, 188,269,285 r/w 34 IPC & 3EDA, 143: Puishment, 341: Punishment for wrongful restraint, 506:Punishment for criminal intimidation 188: Disobedience to order duly promulgated by a public servant 269:Negligent act likely to spread infection of disease dangerous to life. 285: Negligent conduct with respect to fire or combustible matter, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 20 | Not Applicable | (FIR) Cr No.142/ 2020 TallaPoddatur Police Station | U/s 353,506,188 r/w 34 IPC, 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. 188: Disobedience to order duly promulgated by public servant 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 21 | Not Applicable | (FIR) Cr No.105/ 2020 Tadipatri Town Police Station | U/s.420,467,468,471,120b r/w 34 IPC & 179(1), 182, 190 of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 22 | Not Applicable | (FIR) Cr No.101/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468, 471, 120 (B) r/w 34 IPC & 179, 182,190 of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property, 467:Forgery of valuable security, will, etc. 468: Forgery for purpose of cheating, 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 23 | Not Applicable | (FIR) Cr No.74/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179,182, 190 of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 24 | Not Applicable | (FIR) Cr No.73/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179,182, 190 of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property, 467: Forgery of valuable security, will, etc., 471: Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 25 | Not Applicable | (FIR)Cr No.33/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179, 182, 190(1) of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 26 | Not Applicable | (FIR) Cr No.28/2020 Anantapuram One Town Police Station | U/s 420, 467, 468, 471, 472 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property, 467: Forgery of valuable security, will, etc. 468: Forgery for purpose of cheating, 471: Using as genuine a forged document or electronic record, 472: Making or possessing counterfeit seal, etc., with intent to commit forgery punishable under section 467. | Not Applicable | Not Applicable |

# తిరుమల సమాచారం

## నారాయణగిరి ఉద్యానవనంలో 17నుండి పద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. తొలిరోజు మే 17వతేదీ శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల, పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామిఅమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు. 18వతేదీ శనివారం సాయంత్రం యధావిధిగా స్వామివారు, అమ్మవార్లు అశ్వవాహనంపై, పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనం చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహిస్తారు. యధాతధంగా రెండవరోజు పూలబంతులాట ముగిసిన తరువాత ఆలయానికి వేంచేపుచేస్తారు. చివరగా 19వతేదీ ఆదివారం సాయంత్రం మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి, అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా వివాహఘట్టాన్ని జరిపించి నివేదనలు సమర్పిస్తారు. ఈ మూడురోజుల కల్యాణఘట్టానికి నారాయణగిరి ఉద్యానవనంలోని వేదికను పూర్తిగా అలంకరిస్తారు.

## 22న నృసింహాజయంతి వేడుకలు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసం స్వాతినక్షత్రంలో



తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం నృసింహస్వామి జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆలయంలోపల యోగ నరసింహస్వామి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేస్తారు. తిరుమల వసంతమండపంలో మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు నరసింహస్వామి పూజ నిర్వహిస్తారు. ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడరమగా యోగనరసింహస్వామి ఉప ఆలయం ఉంది. యోగనరసింహస్వామి విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. ఇక్కడ స్వామివారు యోగముద్రలో ఉంటారు.



నృత్యనీరాజనాలర్పిస్తున్న కళాకారిణులు

## అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, మే 8, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్షయ తృతీయ సంధర్భంగా ఈనెల 10న శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ యాగంలో పాల్గొన దలచిన భక్తులు రు.1000 లు రుసుము చెల్లించి పాల్గొంటే వారికి శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదములను అందిస్తామన్నారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామనా న్నరు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు. దుర్గమ్మను నృత్యనీరాజనంతో కళాకారులు అర్చించారు. బుధవారం ధర్మపథంలో భాగంగా జరిగిన నృత్య ప్రదర్శనలో విశాఖపట్నానికి చెందిన శ్రీసాయి నాట్య భారతి అకాడమికి చెందిన నాట్యకళారత్నం శిరీషారాణి నేతృత్వంలో అయిగిరి నందిని అంటూ ప్రారంభమై, శివపార్వతులు, అన్నమయ్య కీర్తనలు, అష్టలక్ష్మి స్తోత్రం తదితర భక్తి తరంగాలకు కళాకారులు నాట్యవిన్యాసంతో భక్తులను అలరించారు.

# సిఎం హోదాలో అవినీతి చేయలేదని కాణిపాకంలో ప్రమాణం చెయ్

### - కిరణ్‌కుమార్‌కు ఎంపి మిధున్ సవాల్

**పుంగనూరు,మే 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా తాను పనిచేసిన పదవీకాలంలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని కిరణ్‌కుమార్‌రెడ్డి కాణిపాకంలో ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమైతే, తాము కూడా ఎటువంటి ప్రమాణానికైనా సిద్ధమని రాజంపేట ఎంపి, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మిధున్‌రెడ్డి ప్రతిసవాల్ విసిరారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పుంగనూరు యువగళం సభలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి తన కాళ్ళుపట్టుకున్నాడని, కాదంటే కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం కావాలని సవాల్ చేశారు. దీనిపై ఎంపి మిధున్‌రెడ్డి బుధవారం మీడియా ఎదురుగా మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. అంతే కాకుండా కిరణ్‌కుమార్ తన తండ్రి అమరనాధరెడ్డికే జన్మించి ఉంటే తాను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం గణపతి సాక్షిగా ప్రమాణం చేయాలన్నారు. లేదంటే కిరణ్ తేడా వ్యక్తి మాడాగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. చెప్పులపార్టీ తరువాత కిరణ్‌కుమార్ అసలు ప్రజల సంక్షేమం విస్మరించి పారిపోయాడన్నారు. ఇపుడు ఎన్నికల సందర్భంగా డబ్బు సంచుల కోసం పరుగులు తీసుకుని వచ్చాడన్నారు. చంద్రబాబు, కిరణ్‌లు ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తాను 4శాతం రిజర్వేషన్ రద్దుచేయనని కూటమి వెంటనే మోదీ వద్ద చెప్పించాలన్నారు. పుంగనూరు నియోజకవర్గాన్ని చంద్రబాబు ఇపుడు పట్టించుకుంటానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పుంగనూరును నిర్లక్ష్యంచేసి కక్ష సాధించారన్నారు. పాలు, మామిడి కాయల కమీషన్లు తప్పుడు మాటలని, నీటి సదుపాయం లేక అవస్థల పాలవుతున్న పడమటి మండలాలలో తాగు, సాగునీరందించేందుకే మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి సిఎం వద్దనుంచి అనుమతి సాధించామన్నారు. పుంగనూరులో 40వేలకు పైచిలుకు ఓట్లతో తన తండ్రి, తాను విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, బోయకొండ కమిటీ ఛైర్మన్ నాగరాజరెడ్డిలు పాల్గొన్నారు.

# రేపటి నుండి భగవద్ రామానుజ అవతార మహోత్సవాలు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి దివ్యప్రబంధప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ నుండి 12వరకు అన్నమాచార్యకళామందిరంలో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజులు పాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజాచార్యులపై సాహితీసదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 10వతేదీ సాయంత్రం 5.30గంటలకు టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి మంగళశాసనాలతో రామానూజాచార్యుల అవతార మహోత్సవాలు ఆరంభమవుతాయి.



## టర్కీలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నా

### - టేబుల్‌టెన్నిస్ క్రీడాకారిణి జైస్వాల్

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టర్కీదేశంలో త్వరలో జరగబోయే టోర్నమెంట్‌లో తాను పాల్గొననున్నానని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానన్నారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆమెకు స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు. శ్రీవారి ఆశీస్సులతోబాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రైల్వే కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకం

### మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు అంజనీసింగ్

**గుంతకల్లు రైల్వే, మే 08 ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్‌లో గత రెండు దశాబ్దాలుగా వృత్తిపట్ల నిబద్ధత, చిత్తశుద్ధిలతో డివిజన్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మీ సేవలు స్ఫూర్తిదాయకం అని రైల్వే మహిళా సంక్షేమ సంఘం గుంతకల్లు డివిజనల్ అధ్యక్షురాలు అంజనీ సింగ్ పేర్కొన్నారు. నూట ముప్పై మూడవ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని, గుంతకల్లు రైల్వే డివిజనల్ మహిళా సంక్షేమ సంఘం, డివిజన్‌లో గత ఇరవై ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశారన్నారు.



రైల్వేలో సేవలందిస్తున్న కార్మికులకు సత్కరించిన మహిళా సంఘం

## కదిరి ఆర్ఓ, డిఎస్‌పిలపై ఇసికి ఫిర్యాదు - మీడియా సమావేశంలో వజ్ర

**కదిరి, మే 8 ప్రభాతవార్త** కదిరి డివిజన్ రిటర్నింగ్ అధికారి, డిఎస్పీలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధశారం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న స్థానిక బాలికల పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్‌లో తాను జనరల్ ఏజెంట్‌గా ఉన్నానన్నారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లినప్పుడు అక్కడే ఉన్న ఆర్ఓ జనరల్ ఏజెంట్‌కు లోపలికి వ ఎళ్లడానికి వీలు లేదంటూ అడ్డుకున్నారు. పోలింగ్ బూతు వద్ద టిడిపి ఏజెంట్లు ఉన్నప్పటికీ తనను అడ్డుకోవడంతోపాటు బుధవారం జరుగు పోలింగ్‌లోకి రావడానికి కూడా వీలు లేదంటూ ఆర్ఓ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఇదే సందర్భ:లో డిఎస్పీ శ్రీలత, వారి సిబ్బంది మూకుమ్మడిగా చుట్టుముట్టి భయా దోళనకు గురి చేశారన్నారు. తాను ఓ ఉన్నతమైన పదవిలో ఉన్నానని, జనరల్ ఏజెంట్‌గా ఉన్నందునే పోలింగ్ బూత్‌లో పరిస్థితులను పరిశీలించాలన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్న 2,060 మంది ఓటర్లు

**- జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్**

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

ఉరవకొండ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2,060 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ తెలిపారు. బుధవారం ఆయన కమాండ్ కంట్రోల్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. బుధవారం ఒక్కరోజే 224 మంది ఓటర్లు ఓటు వేశారని ఒక ప్రకటనలో వివరించారు. నియోజకవర్గంలోని 2,22,616 మంది ఓటర్లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈనెల 10వ తేదీ వరకు ఉరవకొండ ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు తదితరులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చన్నారు.

## సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీయం కావాలి

**- ప్రజా నాయకుడు విశ్వేశ్వరరెడ్డితోనే నియోజకవర్గాభివృద్ధి**

**- కౌకుంట్ల ప్రచారంలో వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి**

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త



ఇంటంటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి

రాష్ట్రంలో సంక్షేమం నిరం తరాయంగా కొన సాగాలంటే వై. ఎస్. జగన్మోహ న్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సా ర్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి అన్నారు. బుధవారం ఆమె ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఐదేళ్ళ జగన్ పాలనలో కౌకుంట్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ వైఎస్సా ర్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వై.విశ్వేశ్వర రెడ్డిను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్బంగా వై.భువనేశ్వరి మాట్లాడుతూ వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న మహిళలకు పెద్దపీటవేశారని అన్ని సంక్షేమ పథకాలను మహిళల పేరుమీదే చేపట్టి నేరుగా ప్రయోజనం చేకూర్చారన్నారు. జగనన్న ఇచ్చిన ప్రోత్సా హంతో మహిళలు ఆర్థికస్వావలంభన సాధించి ఎంతోఅభివృద్ధి చెందుతున్నార న్నారు. వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, రాకెట్ల సర్పంచ్ డి.శివమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పెన్నహోబిళం ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీటీసీ ఎం.సి.సత్యవతి, స్థానిక నాయకులు వసంతమ్మ, మల్లికేసు, చలమారెడ్డి, ఎర్రిస్వామి, మోపిడి, భీమశేఖర, దయ్యాల నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**- వై.రాంపురం, పెద్ద, చిన్న కౌకుంట్లలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్, గ్రామసభలు**



వై.రాంపురం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కల్పించాలని ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ యుపీఎస్ సీఐ సురేష్‌బాబు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు మంగళవారం



గ్రామసభలో మాట్లాడుతున్న సీఐ సురేష్‌బాబు

మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన వై.రాంపురం, పెద్ద, చిన్న కౌకుంట్ల గ్రామాల్లో ఫుట్ పెట్రోలింగ్, గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ సురేష్‌బాబు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరుగడానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ఓటు హక్కు కల్గిన ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పాటించాలని, ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. గొడవలు, పోట్లాలకు దిగకుండా 13న జరిగే పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐతోపాటు ఏపీఎస్పీ బెటాలిన్ పోలీసు సిబ్బంది, యుపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను తీర్చిన సర్పంచు

గుడిబండ, మే 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తుకూరు, మద్దనకుంట గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక సర్పంచు జగదాంబ కిష్టప్ప ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచు జగదాంబ కిష్టప్ప మాట్లాడుతూ.. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున బోరు బావులకు కొత్త పంపుసెట్లు అమర్చి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపాకు ఓటెయ్యండి

**- ప్రకాశ్‌రెడ్డి గెలుపే మా లక్ష్యం.. వైసీపీ నాయకులు**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, మే 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ప థకాలు అందాలంటే, వైకాపాకు ఓటెయ్యాలని, అభ్యర్థిస్తూ సోమవారం చెన్నేకొత్తపల్లి వైకాపా నాయకులు గాలి శ్రీనివాస్‌రెడ్డి, మాడం కృష్ణారెడ్డి, బొగ్గు కృష్ణ, ఎస్‌టిడి శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మాడం ప్రకాష్‌రెడ్డి, చెన్నేకొత్తపల్లి సర్పంచు ధనుశ్రీ, నాయకులతో కలిసి మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధజంచి కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని, ఎంపిగా శాంతమ్మను, అత్యధిక మె జార్టీతో గెలిపించాలని వారు ఓ టర్లను అభ్యర్థి:చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైకాపా అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా మహిళలు వృద్ధులు రైతులను అనుకూలతను పెంచుతున్నామని, అలాగే రాప్తాడు నియోజకవర్గంలో ప్రకాస్‌రెడ్డి చేసిన, అభజవృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ అలాగే జరబోయే ఎన్నికలలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాప్తాడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, జయరాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణ, వడ్డీ నాగరాజు, ఉమామహేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2,016 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

**- ఒక ద్విచక్ర వాహనాలు సీజ్, ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్**

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త



పట్టుకున్న మద్యం టెట్రా ప్యాకెట్ల బాక్సులతో పోలీస్ సిబ్బంది

ఉరవకొండ సెబ్ స్టేషన్ పరిధిలోని విడప నకల్లు మండలం వి.కొత్తకోట గ్రామ శివార్లలో అక్రమంగా తరలిస్తున్న 2,016 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను బుధవారం సాయంత్రం రూట్ వాచ్‌లో భాగంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని సెబ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ పి.కిషోర్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ యం.ప్రవీణ్ కుమార్ తెలిపారు. సెబ్ అడిషనల్ ఎస్పీ జి.రామకృష్ణ అదేశాల మేరకు రూట్ వాచ్ నిర్వహిస్తుండగా రెండు ద్విచక్రవాహనాల్లో తరలిస్తున్న మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి విడపనకల్లు మండలానికి చెందిన పి.సప్తగిరి, యం.వెంకటేష్‌ను అరెస్టు చేశామన్నారు. పట్టుబడిన నిందితులను కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది యం.హేమంత్ కుమార్, ఎ.జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవి ఎన్నికలు

**- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ

బెలుగుప్ప, మే 8 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని వైఎస్‌ఆర్ సిపి ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం విరుపాపల్లి, వెంకటాద్రిపల్లి, ఆవులన్న, బెలుగుప్ప గ్రామాలలో రోడ్ షో, ఇంటింటి ప్రచారాలు నిర్వహించి ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ పాల్గొన్నా రు. తొలుతగా స్థానిక ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రోడ్ షో నిర్వహించి, ప్రజలకు అబివాదం చేస్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మోసకారి చంద్రబాబు కావాలా, మాట ఇస్తే మడమ తిప ్పని జగన్‌మోహన్‌రెడ్డి కావాలో నిర్ణయించుకోవాలన్నారు. నిండు మనస్సుతో నన్ను ఆదరిస్తే బెలుగుప్ప పంచాయితీని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. విరుపాపపల్లి, వెంకటాద్రిపల్లి, ఆవులన్నకు, రైతులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు రావడం వల్ల బోరు బావుల్లో ఊటలు పెరగడం వల్ల పంటలు పండించి అభివృద్ధిలో దూసుకుపోతున్నారని వారికి తెలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేశవ్‌పై విమర్శలు కురిపిస్తూ, ఆయన ఎమ్మెల్యే పాత్ర పోషించడం లేదని ఎద్దేవాచేశారు. అలాంటివ్యక్తికి ఓటుతోబుద్ధి చెప్పాలన్నా రు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా శంకర్‌నారాయణను ఓట్లు వేసి ఆదరించా లని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విరుపాపల్లి సర్పంచు ఉమాపతి, అధ్యక్షులు మచ్చన్న, అశోక్, ప్రకాష్, గోపాల్, బాబు, వంశీ, దాసు, సునీల్, ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, జెఎస్‌సి కన్వీనర్ శ్రీనివాసులు, ఆవులన్న కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, శివలింగప్ప, కరుణాకర్, తిమ్మారెడ్డి, వెంకటేషు లు, తిమ్మన్న, పూల ప్రసాద్, రాము, బిసి కార్పోరేషన్‌డైరెక్టర్ రామాంజినే యులు, హనుమంతు, శంకర్, సర్పంచు రామిరెడ్డి, రుద్రానంద, పురుషోత్త మ, వెంకటరెడ్డి, సర్పంచు సాలీబాయ్, ఎంపిటిసి శకుంతలబాయి, ప్రవీణ, మండల వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త

పట్టణంలోని క్లాక్‌టవర్ కూడళి, ప్రైవేటు బస్టాండు తదితర ప్రాంతాల్లో రోడ్లపై కూరగాయలు, పండ్లు, పూలు, ఇతరత్రా వ్యాపారా లు చేసుకునే చిరు వ్యాపారు లకు నిస్వార్థ ఫౌండేషన్ బుధవారం గొడుగులను పంపిణీ చేసింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఇతర ప్రతినిధులతో కలసి వ్యాపారులవద్దకు వెళ్లి గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా తాటికొండ వెంకట్ మాట్లాడుతూ వేసవి ఎండలు రోజు రోజుకూ పెరిగిపోతున్న క్రమంలో ఎండలో వ్యాపారాలు చేసుకునే వారు వడదెబ్బ బారిన పడకూడదన్న ఉద్దేశంతోనే సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.



రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారికి గొడుగులను అందిస్తున్న దృశ్యం


**FORMAT C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of candidate : **Thopudurthy Prakash Reddy, resident of D.No.1-44, Thopudurthy Village, Atmakur Mandal, Anantapuramu District**

Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party (Y.S.R.C.P.)**

Name of Election : **Andhra Pradesh Legislative Assembly 2024**

Name of Constituency : **155 - Raptadu**

I, **Thopudurthy Prakash Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | Pending Criminal Cases | | | Details about cases of Conviction for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| Sl No. | Name of the Court | Case No. and status of case | Section(s) of the Act concerned & brief description of offence(s) | Name of the court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT DHARMAVARAM | CRIME NO 711/2021 & PENDING | 188 IPC-Disobedience to order duly promulgated by public servant,<br>341 IPC Wrongful Restraint,<br>143 IPC Punishment for Unlawful Assembly.<br>149 IPC- Unlawful Assembly. | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT ANANTAPUR | CC NO 2/2019 & PENDING | 188 IPC- Disobedience to order duly promulgated by public servant,<br>506 IPC criminal intimidation.<br>153 (A) - promoting enmity between different groups. | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT ANANTAPUR | CC N0. 958/2018 & PENDING | 506 of IPC -Criminal intimidation | NOT APPLICABLE | NOT APPLICABLE |



**Format C-1**

**Declaration about criminal cases**

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **TALARI RANGAIAH, D.NO. 8/1400, Yerranela Veedhi, Kalyanadurg, Anantapur District - 515761**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY(YSRCP)**

Name of Election : **Election to The Legislative Assembly of Andhra Pradesh**

Name of Constituency : **154 - Kalyanadurg Assembly Constituency**

I, **TALARI RANGAIAH** a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecidents :

**Pending Criminal Cases**

| Sl No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

**B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of the Court and Dates of orders | Description of Offence & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Judicial Magistrate of Second Class (Spl. Railways), Dharmavaram, Anantapur District. Dated 15-02-2019 | Allegedly involved in tress pass on to the Railway Track at Anantapur Railway Station. A case in STC No.126/2019 (Cr.No.353/2018, U/s 147 of Railway Act) and imposed a fine of Rs.150/- | Only a fine of Rs.150/- has been imposed |

• In case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

# కర్ణాటక వార్తలు

## కుమారస్వామి సిట్ అధికారులను బెదిరించే బదులు బాధిత మహిళలకు అండగా నిలిస్తే మంచిది

### - డికె.శివకుమార్

చిక్కమగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి


రిసార్టు వద్ద మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్

మాజీ ముఖ్య మంత్రి తన అన్నకొడు కు చేసిన అశ్లీలవిడి యోల నిర్వాహకం పట్ల ఖండించకుండా సిట్ అధికారులను బెదిరించటం తగదని ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ హిత వు పలికారు.ఆయన బుధవారం చిక్కమగ ళూరులోని ఒక రిసార్టు వద్ద విశ్రాంతి కోసం వస్తూ దారిలో మీడియాతో మాట్లాడారు.ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోల కేసులో తనకు హెచ్‌డి.రేవణ్ణ కుటుంబానికి ఎలాంటి సంబం ధాలు లేవని చెప్పి ఇప్పుడు సదరు కుటుంబీకులను వెనకేసుకురావటం ఏమి న్యాయం అని ప్రశ్నించారు.ఈ మొత్తం ఉదంతానికి కుమారస్వామి స్క్రిప్ట్ రైటర్ డైరెక్టర్ అని ఆరోపించారు.అశ్లీల విడియోల పెన్‌డ్రైవ్ గత ఏడాదిపాటు తన జేబులో పెట్టుకుని తిరుగుతున్న కుమారస్వామి ఇపుడు కాంగ్రెస్ నాయకులపైన ఆరోపణలు చేస్తూ బిజెపికు వంత పాడుతున్నారని చెప్పారు.కుమారస్వామి మాజీ సిఎంగా బాధిత మహిళల రక్షణకు నిలబడాలే తప్పా నిందితుల తరపున వకాలత్తు చేయటం బాగోలేదన్నారు.ఆయన మొదట నాపైన ముఖ్యమంత్రి సిద్దరామయ్యపైన ఆరోపణలు చేయటం మానుకుని బాధిత మహిళలకు అండగా నిలబడేది నేర్చుకోవాలని హితవు పలికారు.మాటెత్తితే కుమారస్వామి సిట్ అధికారులను కాంగ్రెస్ నాయకులను బెదిరిస్తున్నారు.ఇలాంటి వాటిని చాలా చూశానని శివకుమార్ చెప్పారు. సిట్ దర్యాప్తును నిలిపే ప్రసక్తి లేదని చెప్పారు.

## బెంగళూరులో భారీ వర్షం

### - టెక్కీపైన విరిగిపడిన చెట్టు

### - బిబిఎంపికి శాపనార్థాలు

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరంలోని ఉత్తరభాగం నాగవార ప్రాంతంలో బుధవారం ఉదయం కురిసిన భారీవర్షాలకు రోడ్డుపైన బైక్‌పై వెళుతున్న కంప్యూటర్ ఇంజనీర్‌పైన చెట్టుకొమ్మలు విరిగిపడటంతో టెక్కీ నడుం విరిగి ఆసుపత్రి పాలయ్యారు.ఈ సంఘటనతో తేరుకున్న బిబిఎంపి అధికారులు వెంటనే నాగవార ప్రాంతంలో రోడ్లపైన విరిగిపడిన చెట్లను యుద్ధప్రాతిపదికన తొలగించారు.వర్షాలు కురుస్తున్నాయని తెలిసీ కూడా బిబిఎంపి అధికారులు రహదారులపై కమ్ముకున్న భారీ వృక్షాల శాఖలను కత్తిరించక పోవటం పట్ల ప్రజలు మహానగరపాలికె అధికారులకు శాపనార్థాలు పెడుతున్నారు.తనది కాని తప్పునకు టెక్కీ ప్రమాదానికి గురవ్వటం పట్ల పాలికె అధికారులు విషాదం వెలిబుచ్చారు.సదరు ఉద్యోగి ఆసుపత్రి ఖర్చులను భరిస్తామని అధికారులు తెలిపారు.

## ప్రజ్వల్ రేవణ్ణ కేసుల్లో బాధిత మహిళకు న్యాయం చేకూర్చిన సర్కారు

### - వాదించేందుకు ఇరువురు న్యాయవాదులు నియామకం

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిథి

సెక్సు విడియోల కేసులో బాధిత మహిళలకు న్యాయం చేకూర్చి మహిళల తరపున వాదించేందుకు కర్ణాటక సర్కారు ఇవాళ సిట్ కేసులకు ప్రత్యేకంగా ఇరువురు న్యాయవాదులను నియమించింది.సీనియర్ లాయర్ అశోక్‌నాయక్,జయన కొఠారిని నియమించింది.ఈ ఇరువురు లాయర్లు సిట్‌కు దాఖలయ్యే బాధిత మహిళల ఫిర్యాదుల గురించి కోర్టుల్లో మహిళల తరపున వాదిస్తారు.ఇప్పటికే స్పెషల్ ట్రాక్ కోర్టును నియమించిన సర్కారు తాజాగా మరో ఇరువురు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేసింది.

## లోకాయుక్త దాడులు : పిడివో అరెస్టు

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు గ్రామీణజిల్లా దొడ్డబళ్లాపుర తాలూకాలో ఒక గ్రామంలో రైతుపట్టాభూములను సరిచేసేందుకు 5లక్షల లంచాన్ని పుచ్చుకుంటున్న పిడివోను లోకాయుక్త పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామపంచాయితీ అభివృద్ధి అధికారి నిరంజన్ ఒక రైతునుంచి 5లక్షలు డిమాండ్ చేసి 3.5లక్షలు లంచం తీసుకుంటుండగా లోకాయుక్త పోలీసులు దాడిచేసి అరెస్ట్ చేశారు.బెంగళూరు గ్రామీణజిల్లాలో దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయం ఇరుగుపొరుగు ప్రాంతాల్లో రైతుల భూములకు బంగారం ధర పలుకు తుండటంతో రెవెన్యూ అధికారులు రైతుల భూములను రెగ్యులరైజ్ చేసేందుకు లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.పై ఉదంతంలో రైతు భూములను రెగ్యులరైజ్ చేసేందుకు 5లక్షల రూపాయలను లంచంగా డిమాండ్ చేశాడు.

## స్ట్రాంగ్ రూమ్ చేరిన అభ్యర్థుల భవిష్యత్తు....

### పోలీసుల గట్టి భద్రత.... పరిశీలించిన జిల్లా కలెక్టర్

బళ్లారి, మే 08 ప్రభాతవార్త:


భద్రపరిచిన ఈవిఎంలు...

మే 7వ తేదీన బళ్లారి లోకసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం మిషన్లను నగరం లోని శివారులో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో ఎటువంటి ఆలోచన సంఘటన జరగకుండా శాంతియుతంగా జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

**ఎన్నికల్లో దాదాపు 74%ఓటు నమోదు....** మే 7వ తేదీన భలే లోకసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో 74%నమోదయిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. సంబంధించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో జరిగిన ఓట్ల ఈవీఎం మిషన్ భద్రపరిచామని ఆయన పేర్కొన్నారు.

**జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు....**ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన నగరంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం సుమారు 8రూములను వ్యవస్థ చేశామని అందులో ప్రతి లెక్కింపు రూమ్‌కు 14కేబుల్‌ను అమర్చినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 74%ఓట్ల వినియోగంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దీనికి సహకరించిన ఓటర్లకు, సిబ్బందులకు, అధికారులకు, ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రానికి కేంద్ర బలగాలు, హోంగార్డులు, కేఎస్‌ఆర్‌పి సిబ్బందులతో కటుట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఇతరులు పాల్గొన్నారు.


స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న అధికారులు...

## మహిళ కిడ్నాప్ కేసులో మాజీ మంత్రి హెచ్‌డి.రేవణ్ణకు వారంరోజులు జైలు

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి


మాజీ మంత్రి హెచ్‌డి.రేవణ్ణను పరప్పన అగ్రహార సెంట్రల్ జైలుకు తీసుకువెళుతున్న దృశ్యం.

మైసూరుజిల్లా కెఆర్ నగర్ పట్టణం నుంచి ఒక పనిమనిషిని కిడ్నాప్ చేసిన కేసులో బెంగళూరు న్యాయస్థానం బుధవారం మాజీ మంత్రి హెచ్‌డి.రేవణ్ణను వారంరోజులపాటు న్యాయాంగ కస్టడీకు అప్పగిస్తూ ఆదేశించింది. నగరంలోని ప్రజాప్రతినిధుల నేరారోపణల ప్రత్యేక న్యాయస్థానం ఇవాళ ఈమేరకు తీర్పు ప్రకటించింది.దీంతో మాజీ మంత్రి రేవణ్ణను సిట్ పోలీసులు పరప్పన అగ్రహార సెంట్రల్ జైలుకు తరలించారు.రేవణ్ణ చేత కిడ్నాప్ నకు గురైన బాధిత మహిళను విచారణ జరిపిన ప్రత్యేకదర్యాప్తు బృందం అధికారులు రేవణ్ణకు బెయిల్ ఇవ్వకూడదని ఆయన బయటకు వస్తే సాక్ష్యాలు నాశనం చేసే ప్రమాదం ఉందని కోర్టుకు మనవి చేశారు.కిడ్నాప్ కేసులో రేవణ్ణ సిట్ అధికారులతో సహకరించటం లేదని ఆయన్ని ఇంకా విచారణ జరిపేందుకు సమయం కావాలని సిట్ అధికారులు కోర్టుకు మనవి చేయగా జస్టిస్ రవీంద్ర కట్టిమని నిందితుడిని వారం రోజుల పాటు జ్యూడిషియల్ కస్టడికి అప్పగిస్తూ తీర్పు ప్రకటించారు.ఈ నెల 14వరకు రేవణ్ణ సెంట్రల్‌జైల్లో ఉంటారు.ఈకేసులో దేశంనుంచి పరారైన ప్రజ్వల్ రేవణ్ణ ఆచూకి ఇంకా లభించకపోవటంతో సిట్ అధికారులు ఇవాళ రెడ్ కార్నర్ నోటీసులు జారీచేశారు. 196దేశాల విమానాశ్రయాలకు ప్రజ్వల్ రేవణ్ణ కేసు వివరాలను పంపించారు.

## ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోల కేసును పక్క దారిపట్టించేందుకు కుమారస్వామి ప్రయత్నాలు :కృష్ణ బైరేగౌడ

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి


విలేకరుల సమావేశంలో మాట్లాడతున్న మంత్రి కృష్ణ బైరేగౌడ.

ప్రజ్వల్ రేవణ్ణ కేసులో నిందితుడికి శిక్షపడేలా చూడాల్సిన మాజీ సిఎం కుమారస్వామి ఈకేసును పక్కదారి పట్టించేందుకు ఇతరులపై అనవసరమైన ఆరోపణలు చేసి బెదిరిస్తున్నారని మంత్రి కృష్ణబైరేగౌడ చెప్పారు.ఆయన బుధవారం బెంగళూరు కెపిసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన కేసు ప్రజ్వల్‌దని చెప్పారు.వేలాదిమంది మహిళల శీలం దోచుకుని అవమానం పాలుచేసిన వ్యక్తిని కేసు నుంచి రక్షించుకునేందుకు కుమారస్వామి అస్సలు కేసును పక్కదారి పట్టించేందుకు విడియోలు విడుదలచేసిన వారిని టార్గెట్ చేసి ఆరోపిస్తున్నారని ఇవి మాజీ ముఖ్యమంత్రికి తగనిపని అని చెప్పారు. సిట్‌కు నాయకత్వం వహించిన ఎడిజిపి బికె.సింగ్ దక్ష అధికారి అని చెప్పారు.ప్రజ్వల్ కేసును సిట్ దర్యాప్తు తప్పా వేరేవారికి అప్పగించే ప్రశ్నే లేదన్నారు.ప్రజ్వల్ అశ్లీల విడియోల గురించి బిజెపి నాయకుడు దేవరాజేగౌడ సంవత్సరం కిందటే కుమారస్వామి దృష్టికి తెచ్చారని చెప్పారు. అయినా ఆయన తన అన్న కొడుకుపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు సదరు విడియోలు బయటకు ఎలా వచ్చాయన్న దానిపైనే దృష్టి కేంద్రీకరించి కాంగ్రెస్ నాయకులపైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఈ విడియోల కేసులో ఒక వేళ మాపార్టీ అధ్యక్షుడు పాత్ర ఉంటే ఆయన్ని కూడా శిక్షించాలని చెప్పారు.బాధిత మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.కుమారస్వామిఇపుడు తన కులాన్ని కులబాంధవులను రెచ్చగొట్టే పనిలో పడ్డారు.ఇలాంటి వాటికి ఒక్కలిగ సమాజం ఏనాడు మద్దతు ఇవ్వబోదని మంత్రి చెలువరాయస్వామి చెప్పారు.కుమారస్వామిని ముగించేందుకు బిజెపి నాయకులు చాలా బాగా కుట్రపన్నారు.ఆపనిలో బిజెపి నాయకులు సక్సెస్ అవుతారని చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణ కామకాండ గురించి అన్నీతెలిసీ కూడా బిజెపి నాయకులు ప్రధాని ఆయనకు ఎలా హాసన్ ఎంపీ టిక్కెట్టు ఇచ్చారని నిలదీశారు.తప్పు ఎవరు చేసినా శిక్ష పడాల్సిందే అని చెప్పారు.దీనికి వారువీరు అతీతులు కారని చెప్పారు. ఈ ఉదంతంలో దేవెగౌడ కుటుంబం ఆరోపణలకు గురైంది. ఆకుటుంబం వారు శిక్షకు అతీతులు కారని చెప్పారు.సమావేశంలో మంత్రులు రామలింగారెడ్డి,డాక్టర్ ఎంసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి లోకసభ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం.. బిజెపి నేత శ్యాంసుందర్.

బళ్లారి, మే 08 ప్రభాతవార్త:


ధీమా వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు


ఓటు వేసిచూపుతున్న దృశ్యం..

మే 7వ తేదీన బళ్లారి లోకసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమని బిజెపి జిల్లా నేత శ్యాంసుందర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభాత వార్త ప్రతినిధితో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి సర్కార్ భారీగా అభివృద్ధి పనులు చేపట్టారు. అంతేగాక రాష్ట్రంలో ఏదురప్ప మరియు బసవరాజు బొంబాయి నేతృత్వంలోని సర్కారు, కర్ణాటక రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. బిజెపి హయంలో చేసిన అభివృద్ధి పనులే బిజెపి గెలుపుకు సహకరిస్తుందని ఆయన తెలిపారు. గతంలో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత గారి ఇంటిలో పేరు మీద ఎటువంటి అభివృద్ధి చేయడంలో గోరంగా విఫలమైందని ఆయన ఎద్దేవ చేశారు. జిల్లాలో మాజీ మంత్రిగా, మాజీ ఎంపిగా అభ్యర్థి శ్రీరాములు ఎన్నో అభివృద్ధి పనులను ఉంటారని ఆయన పేర్కొన్నారు. నేపథ్యంలో ఈ నేపథ్యంలో బళ్లారి లోకసభ ఎన్నికల్లో జనతాపార్టీ విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో బళ్లారి జిల్లా అధ్యక్ష అనిల్‌నాయుడు, కౌల్‌బజార్ అధ్యక్ష నాగరాజురెడ్డి, వెంకటేష్, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు వినియోగించేందుకు హైదరాబాదు నుండి వచ్చి యువతి....

మే 7వ తేదీన బళ్లారి లోకసభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు, హైదరాబాద్ ఓప్రైవేట్ కంపెనీలో బళ్లారికి చెందిన సాఫ్ట్వేర్ కంపెనీలో నిర్వహిస్తున్న యువతి సౌమ్య తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు హైదరాబాద్ నుండి బళ్లారికి విచ్చేసి తమ ప్రథమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇతరులకు మాదిరిగా నిలిచారు.

## ఉత్తర ఎన్నికల్లో 11సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుంది : మంత్రి ఎంబి.పాటిల్


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఎంబి. పాటిల్

విజయపుర,మే8,ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరకర్ణాటకలో మంగళవారం జరిగిన మలివిడత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11సీట్లు గెలవనుందని విజయపుర జిల్లా ఇంఛార్జీ మంత్రి ఎంబి.పాటిల్ చెప్పారు.ఆయన బుధవారం విజయపుర లో విలేకరులతో మాట్లాడారు.ఈసారి ఈ ప్రాంతంలో మోదీ హవా లేదని కాంగ్రెస్ పరంగానే ఓటర్లు సానుకూలంగా స్పందించి ఓటేశారని చెప్పారు.కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు మాకు ఓటర్ల మద్దతును సంపాదించిందని చెప్పారు.

## మంగళూరు జిల్లా లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంఎల్ఏ మృతి

మంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి


బెళ్తంగడి మాజీ ఎంఎల్ఏ వసంత బంగేర

మంగళూరు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెళ్తంగడి నుంచి అయిదుసార్లు గెలిచిన మాజీ ఎంఎల్ఏ వసంత బంగేర బుధవారం మృతి చెందారు.ఆయనకు 78 సంవత్సరాల వయస్సు. మంగళూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకు పెద్దశక్తిగా ఉన్న కల్లుగీత కార్మికుల సంఘం నాయకుడు ఈయన.జిల్లాలోని బెళ్తంగడి తాలూకా నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయిదుసార్లు గెలుపొందారు.అనారోగ్యానికి గురైన ఈయన్ని బెంగళూరు ప్రవేట్ ఆసుపత్రిలో చేర్చగా ఇవాళ సాయంత్రం మృతి చెందారు. వసంత బంగేర మృతి పట్ల ముఖ్యమంత్రి సిద్దరామయ్య సంతాపం వెలిబుచ్చారు.

## ఎస్ఐటి ముందు 9మంది మహిళ బాదితుల ఫిర్యాదులు

బెంగళూరు,మే8,ప్రభాతవార్త ప్రతినిధి

హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ చేతిలో అఘాయత్యాలకు గురైన వారిలో 9మందిని ఎస్ఐటి అధికారులు గుర్తించారు.వారి నుంచి బుధవారం స్టేట్‌మెంట్లను రికార్డు చేసుకున్నారు.ఈ తొమ్మిదిమంది ఇద్దరు సర్కారు అధికారులు ఉన్నారు.వీరు తమ బదిలీల కోసం ప్రజ్వల్ రేవణ్ణను రెండుసంవత్సరాల వ్యవధిలో పలుసార్లు భేటీచేయగా తమను అతడు లైంగికంగా వేధించాడని ఎస్ఐటి అధికారుల ముందు తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు.మరో ఏడుగురు మహిళలు స్థానిక సంస్థలకు గ్రాంట్లను విడుదల చేయించేందుకు భేటీచేయగా ప్రజ్వల్ వారిని కూడా లైంగికంగా వేధించాడని తెలిపారు.దీంతో ప్రజ్వల్ చేతిలో లైంగిక దాడులకు గురైన వారిసంఖ్య అధికృతంగా 13కు చేరుకుంది.ప్రజ్వల్ చుట్టూ సెక్సువిడియోల ఉచ్చు బిగుస్తోంది.అతడు బెంగళూరుకు వస్తే వెంటనే అరెస్టు చేసేందుకు సిట్ అధికారులు రంగం సిద్ధం చేశారు.

## శివమొగ్గ నగరంలో పట్టపగలు రౌడీ మూకల మధ్య గొడవలు ఇరువురు యువకులహత్య

శివమొగ్గ,మే8,ప్రభాతవార్త ప్రతినిధి

శివమొగ్గ నగరంలో బుధవారం మధ్యాహ్నం ఒక రౌడీను హతమార్చేందుకు వెళ్లిన మరో గ్యాంగ్‌కు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇరువురు యువకులు దారుణంగా హత్యకు గురయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు అక్కడి లష్కర్ మొహల్ల వద్ద ఈ మధ్యాహ్నం యాసిన్ ఖురేషి అనే రౌడీను హత్య చేసేందుకు వేటకొడవళ్లు కత్తులతో దాడిచేసిన నలుగురు యువకుల బృందం యాసిన్ ఖురేషిను పొడిచి పరారవుతుండగా అదే సయయంలో ప్రత్యర్థి గ్యాంగుకు చెందిన రౌడీలు తల్వార్లతో వెంబడించి గౌస్ మరియు షోయబ్ అనే యువకుల్ని దారుణంగా పొడిచి తలపై సైజురాళ్లు వేసి హత్య చేశారు.లష్కర్ మొహల్లాలో గ్యాంగ్‌వార్ జరుగుతున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు స్థలానికి వచ్చే లోపు రౌడీల మూకలు పరారయ్యాయి. కత్తిపోట్లకు గురైన రౌడీ యాసిన్‌ను పోలీసులు ఆసుపత్రికి చేర్చారు.కేసు నమోదుచేసుకున్న దుండగుల కోసం గాలిస్తున్నారు.

## మండ్య జిల్లాలో గర్భిణీల అక్రమ అబార్షన్ నెట్‌వర్కును ఛేదించిన జిల్లా యంత్రాంగం

పాండవపుర(మండ్యజిల్లా),మే8,ప్రభాతవార్తప్రతినిధి

మండ్యజిల్లాలో అక్రమంగా ఆడపిల్లల అబార్షన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో జిల్లా పోలీసులు ఇవాళ పాండవపుర తాలూకా పట్టణంలో నలుగురు దుండగులను అదుపులోనికి తీసుకున్నారు. పాండవపుర సర్కారు ఆరోగ్య అధికారి క్వార్టర్సు సమీపంలో ఒక ప్రవేట్ గృహంలో బుధవారం మైసూరుకు చెందిన ఒక గర్భిణీకు స్కానింగ్ చేసి ఆడపిల్ల అని తేలటంతో అక్రమంగా అబార్షన్ చేశారు.ఈ సంఘటనలో ఇరువురు నర్సులు మరో ఇరువురు వైద్యుల పాత్ర ఉందని తేలటంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.ఆడపిల్లలను గర్భంలోనే చిదివేసే సంఘటనలు మైసూరు మండ్య జిల్లాల్లో ఇటీవల పెరిగిపోయాయి.దీని గురించి సర్కారు ఒక ఎంక్వయిరీ కమిటిను కూడా వేసింది.అయినా దొంగచాటుగా అబార్షన్లు జరిపే ముఠా చలామణిలో ఉండటంతో పోలీసులు జిల్లాలో సోదాలు జరుపుతున్నారు. నిపుణత్వంలేని వైద్య సిబ్బంది యువతులకు అబార్షన్లు చేయిస్తుండటంతో పలు సందర్భాల్లో యువతులు కేసు వికటించి మృత్యువాత పడుతున్నారు.ఇవాళ సంఘటనకు జిల్లా ఆరోగ్య అధికారి బాధ్యత వహించాలని మహిళా సంఘాలు ఆరోపించాయి.

## ఘనంగా కిషోర్ చౌదరి జన్మదిన వేడుకలు....

గుమ్మఘట్ట, మే 08 ప్రభాతవార్త:


కేక్‌కట్ చేస్తున్న చల్లా కిషోర్ చౌదరి..

రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, వినియోగదారుల సంఘం అధ్యక్షులు చైతన్య బృందం వ్యవస్థాపకులు చల్లా కిషోర్ చౌదరి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గోనబావి గ్రామంలో తన కుటుంబ సభ్యులతో, మిత్రులు, సోదరులతో కలిసి కేక్‌కట్ చేసి బహుమతులు అందించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, ఓబుళరాజు, ఆర్టీసీ కంట్రోలర్ మర్రిస్వామి, ఐసయ్యలు పాల్గొన్నారు. చల్లా కిషోర్ చౌదరి అన్న కిరష్ చౌదరి, జడ్పిహెచ్ఎస్ నార్త్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఇద్దరు అన్న, తమ్ముళ్ల జన్మదినము ఒక్కటే రోజు కావడం విశేషం. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్రెడ్లు, అరటి పండ్లు రోగులకు పంపిణీ చేసి క్రీస్తు కిరణములు సువార్త బృందం సభ్యులు గుంతకల్లు ఆనంద్‌రెడ్డి, స్వరూప్, రోజీ, రవిరాజ్, జాన్‌పాల్, ఓబధ్య ఆధ్వర్యంలో చల్లా కిషోర్ చౌదరి జన్మదినం సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, వినయ, నవీన్ నిశ్చల్, హేమంత్‌చౌదరి, నివేదిత చౌదరి, ప్రెస్కిల్లాలు పాల్గొన్నారు.

## నారాయణప్పను పరామర్శించిన పాటూరి బ్రదర్స్

గోరంట్ల మే 08 ప్రభాతవార్త


నారాయణప్పను పరామర్శిస్తున్న పాటూరి శంకర్‌రెడ్డి

మండలంలోని కళగెరి గ్రామంలోని ఎస్సికాలనీకు చెందిన నారాయణప్ప అనారోగ్యంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకోని ఆసుపత్రికి వెళ్లి జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షుడు పాటూరి శంకర్‌రెడ్డి అగ్రిడైరెక్టర్ లక్ష్మిరెడ్డి బాబు దివాకర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌వద్ద పటిష్ట బందోబస్తు

పుట్టపర్తి, మే 08, ప్రభాతవార్త


జిల్లా పోలీస్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ దృశ్యాలు



శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి ఎస్వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలోని ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణం లో పోలీస్ అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు బుధవారం పోలింగ్ నిర్వహించారు. డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు ఆయా సెంటర్లను సందర్శించి అక్కడి బందోబస్తు చర్యలను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## టిడిపిలో చేరిన కలిగోలిమి వైకాపా దళిత నాయకులు

కళ్యాణదుర్గం, మే 8 ప్రభాతవార్త


టిడిపిలో చేరుతున్న కలిగోలిమి దళిత నాయకులు

తెలుగుదేశం పార్టీ విధానాలు, టిడిపి కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అభివృద్ధి సంకల్పానికి ఆకర్షితులైన కుందుర్పి మండలం కలిగోలిమి వైకాపాకు చెందిన దళిత నాయకులు అభ్యర్థి అమిలినేని తనయుడు యశ్వంత్ అధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ టిడిపి ఖండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పార్టీలోకి చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధర్మతేజ, కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ, గిడ్డప్ప, ఓబులేశు, హనుమంతరాయుడు,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు 48 గంటల ముందు మద్యం విక్రయాలపై నిషేధం

పుట్టపర్తి, మే 08, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదిన ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా పోలింగ్‌కు 48 గంటలముందు నుండి మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 11వ తేది సాయంత్రం 07:00 గంటల నుండి 13వ తేది సాయంత్రం 07:00 గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించడం జరిగిందన్నారు. కావున మద్యం దుకాణాలను మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. అలాగే జూన్ 4వ తేదిన కౌంటింగ్ సందర్భంగా కూడా దుకాణాలను మూసి ఉంచాలని ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సహదేవ కూడా మరో ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు నిష్పక్ష పోలింగ్ జరగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలు అలాగే ఇతర ఎక్సైజ్ శాఖకు సంబంధించి లైసెన్సులను సదరు 48 గంటల పాటు గెజిట్‌నోటిఫికేషన్ 10/2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

## బంజారాల ఆత్మీయ కలయిక

గోరంట్ల మే 08 ప్రభాతవార్త


సమావేశం నిర్వహిస్తున్న బంజారా నాయకులు.

మండల పరిధిలో గల కరావులపల్లి తాండా వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి అలయం వద్ద నియోజకవర్గ బంజారాల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాల కుల పెద్దలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బంజారాల అభివృద్ధి ఏ పార్టీ అయితే తోడ్పాటు అందిస్తుందో ఆ పార్టీకి బంజారాలు మద్దదు ఇస్తామని తాండాలలో అభివృద్ధి,మౌళిక సదుపాయాలు,విద్యా, ఉద్యోగ,ఉపాధి, అవకాశాలు భవిష్యత్తులో బంజారాలకు ఏ పార్టీ తోడ్పటును అందిస్తుందో అలాంటి పార్టీలకు మాత్రమే రాబోయే ఎన్నికలలో మాపూర్తి సంపూర్ణమద్దతు ఇస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ వ్యవస్థాపకుడు సునితా శంకర్‌లాల్ నాయక్,విశ్రాంత ఎస్పి రవీంద్రనాయక్,విశ్రాంత స్టేట్ కమీషనర్ రాంశంకర్ నాయక్,రాష్ట్ర ఎస్టి కమీషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ జడ్పిటిసి జయరాం నాయక్,పెదబల్లి శంకర్‌నాయక్,శ్రీనివాస్ నాయక్,రాజేష్ నాయక్,జగదీష్ నాయక్,తదితర బంజార నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపక దినోత్సవం

పుట్టపర్తి, మే 08, ప్రభాతవార్త



హెన్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవంను బుధవారం పుట్టపర్తి రెడ్ క్రాస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెంఢ్రీడునాంట్ జయంతిని పురస్కరించుకొని రెడ్‌క్రాస్ పితామహుడు హెన్రీ సెవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గోరంట్ల ప్రభుత్వ వైద్యశాలలో రెడ్‌క్రాస్ ఫామిలీ టెంట్‌లో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మెంబర్‌స జి.ఎం. సురేష్, ప్రధానోపాధ్యాయుడు దేవాంగం జగదీశ్వర, డా.రాజ, సాయిదర్శిని, అమర్‌నాథ్, ఆదినారాయణమ్మ , కోఆర్డినేటర్ బి.రమేష్, డా.వేణుగోపాల్, డా.వినోద్‌కుమాత్, డా.ఉషా, కె.చంద్రశేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

08ATP08_08ATP08.qxd 08-05-2024 PM 11:51 Page 1



# అవినీతి పరులకు దౌర్జన్య పరులకు బుద్ధి చెప్పండి

## - ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరులు సూట్ కేసులు సిద్ధం చేసుకున్నారు - జూన్ 4వ తేదిన వారు నియోజకవర్గం ఖాళీ చేస్తారు - ప్రకాష్‌రెడ్డి నువ్వు తొడ కొట్టి రెచ్చగొడుతున్నావ్ - నేను మనుమడు చేత తొడకొట్టిస్తా.. - ప్రకాష్‌రెడ్డిపై విరుచుకుపడిన మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మే 8 ప్రభాతవార్త

అవినీతి పరులకు దౌర్జన్య పరులకు రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్తారని, పరిటాల కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ.. తొడకొడుతున్నావ్ ప్రకాష్‌రెడ్డి, నువ్వు ఎక్కువ మాట్లాడితే నా మనవడు చేత తొడ కొట్టిస్తా అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. బుధవారం, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని మేడాపురం, గ్రామంలో భారీ జనసందోహంలో పూల వర్షం మధ్య పరిటాల సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. గ్రామంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి.. సునీతపై పూల వర్షం కురిపించారు. క్రేన్ సాయంతో భారీ ఆపిల్ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో నేను ఒక మహిళగా ఉండి కూడా 5వేల కోట్లతో అభివృద్ధి చేశానని, మరి ను వ్వు ఏం చేశావని ఆమె నిలదీశారు. ఆ రోజు నియోజక వర్గంలో నేను చేసిన అభివృద్ధి కారణంగా ప్రజలంతా ఆర్థికంగా సంతోషఃగా ఉన్నారన్నారు. రోడ్ల విస్తరణలో ఇళ్లు పోతే పరిహారం వచ్చేలా చేశానన్నారు. నిత్యం గొప్పలు చెప్పుకునే ను వ్వు రాప్తాడులో మండల కేంద్రంలో ఎందుకు ఇళ్ల పట్టా లు ఇవ్వలేదన్నారు. మీరు రె చ్చ గొట్టే విధంగా మాట్లాడితే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిం చారు.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కార్యకర్తలు, నాయకులు ఎవరూ ఆవేశ పడవద్దని ఎ న్నికల వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఓటమి అర్థమైందని, జూన్ 4వ తేది తర్వాత నియోజకవర్గం ఖాళీ చేసేందుకు సూట్‌కేసులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. ఈ ఐదేళ్లలో వారు చేయని దౌర్జన్యాలు, అరాచ కాలు లేవన్నారు. ఇలా ంటి వ్యక్తులకు మరోసారి అవ కాశం ఇస్తే.. రాప్తాడులో ప్రజ లు బ్రతికే పరిస్థితి లేదన్నారు. అందుకే మీరంతా నన్ను పరిటాల సునీతను గెలిపిం చాలన్నారు. రాప్తాడు నుంచి ఎ మ్మెల్యే సో దరులు తరిమికొట్టిన పరిశ్రమలను మళ్లీ తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

### -। ఎన్నికల ప్రాచరంలో బిఎస్ మగ్బుల్

కదిరి, మే 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుపేదలకు మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతిచ్చి మరోసారి జగన్‌ను సీఎం చేసుకోవాలని వైఎస్ఆర్‌సిపి ఎ మ్మెల్యే అభ్యర్థి బిఎస్.మగ్బుల్ అహ్మద్ ఓటర్లను కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి లోని 34వ వార్డులో పార్థసారధి కాలనీ, పిల్లవంక కాలనీతోపాటు రూరల్ మండల పరిధిలోని పట్నం గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం వైఎస్ఆర్‌సిపి అభిమానులు ఎమ్మెల్యే అభ్యర్థిని గుర్రంపై ఊరేగించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్.మగ్బుల్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యార్థుల నుండి అవ్వా తాతల వరకు అన్ని వర్గాల వారికి మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతోపాటు వారికి 50 శాతం రిజర్వేషన్లు కలి ్పంచి అన్ని రంగాలలో అగ్రపీఠం వేసిన జగన్‌ను గెలిపించుకుందామన్నారు. నవత్నాల పేరుతో సంక్షేమాన్ని అందించి పేదలకు అండగానిలబడిన వైఎస్ఆర్‌పికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కౌన్సిలర్ బొబ్బిలి రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబ్‌జాన్, సర్పంచు చలపతి నాయక్, మాజీ సర్పంచు జిల్లా అగ్రికల్చర్ బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గుర్రంపై ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మగ్బుల్ అహ్మద్

## టిడిపి నాయకులు వైసీపీలో చేరిక

అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో

కనగానపల్లి మండలం కె.ఎన్.పాళ్యం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు హనుమంతు రాయుడు, పోతన్న, కంసల నాగాచారి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. చేరిన వారికి తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## నవ రత్నాల పేరుతో నవ మోసాలు

### --ప్రజలను మోసం చేయడమే దుద్దుకుంట అజెండా - నల్లమాడ రోడ్‌షోలో పల్లె రఘునాథరెడ్డి, సింధూరకు బ్రహ్మరథం



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె



రోడ్‌షోలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

నల్లమాడ మే 08 ప్రభాతవార్త,

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత ్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయ కుండ సంక్షేమ కార్యక్రమాల పేరుతో నవరత్నాలు అని చెప్పి నవమోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లమాడలో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలు మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి, పల్లె సింధూరరెడ్డిలు మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశలను నిర్దేశించేవన్నారు. ధర్మానికి-అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికల సంరంభంలో అంతిమ విజయం తెలుగుదేశం పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా వైసీపీ నాయకులు దోచుకోవడమే అజెండాగా పెట్టుకున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరొకసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం రావణకష్టగా మారుతుందని మారుతుందన్నారు.

అవినీతి చక్రవర్తులుగా పేరుగాంచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, పుట్టపర్తిలో అవినీతికి అడ్డాగా మారిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మరోసారి ఓటు వేస్తే రా ష్ట్రంలో అవినీతి పాలనకు మరొకసారి ఆజ్యంపోసినట్లు అవుతుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా, ఆర్థికంగా సమన్యాయం అందించగల ఏకైక పార్టీ తెలుగుదేశం అనే విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. పేదకుటుంబాలను ఆర్థికంగా మెరుగుపర్చడానికి తెలుగుదేశం తీసుకొచ్చిన మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశంపారీ ్ట అధికారంలోకి వస్తే పెన ్షన్లను రూ.4వేలకు పెంచుతామన్నారు. 19సం వత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద 18వేలు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ.20వేలు కింద వారి ఖాతాలో జమ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇవ్వనున్నట్లు పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకొని పుట్టపర్తిలో ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ మైలేశివశంకర, లాయర్ రాజశేఖర్, నల్లమాడ సర్పంచు భారతీబాయి, పులగంపల్లి సర్పంచు, ప్రభాకర్‌రెడ్డి, సలాంఖాన్, బట్టినాగభూషణం, దుదు ్దకుంట గెన్‌రెడ్డి, మైలేరామచంద్ర, అన్నంలక్ష్మినారాయణ, ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి, పాపారాయుడు, ఐ టీడీపీ మండల అధ్యక్షులు మహేష్, మాజీ డీలర్ శంకర, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గన్నారు. పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న పరిటాల కోడళ్లు

### - అత్తమ్మ గెలుపే లక్ష్యంగా ప్రచారం - రాప్తాడులో ఈ సారి టిడిపి జెండా ఎగురుతుందని ధీమా





ప్రచారం నిర్వహిస్తున్న పరిటాల కోడళ్లు

అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరుకున్న నేపథ్యంలో పరిటాల రవి కోడళ్లు ప్రచారంలో జోరు పెంచారు. ఓ వైపు పెద్ద కోడలు పరిటాల జ్ఞాన, మరోవైపు చిన్న కోడలు పరిటాల తేజశ్వి ప్రచార కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పరిటాల జ్ఞాన, పరిటాల సునీత సోదరి గుంటూరు లక్ష్మి, ధర్మవరపు రవిర్తపణి తదితరులు ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. అలాగే పరిటాల తేజశ్వి, పరిటాల శైలజా తదితరులు అనంతపురం రూరల్ మండలం నరసనాయుని కుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలసి వారు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కూటమి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుసకెళ్లారు. స్థానికులు వారికి ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల మహిళలు వారికి హారతులు పడుతూ స్వాగతం పలికారు. మా ఓటు టిడిపికి అంటూ స్పష్టంగా చెప్పారు. గ్రామా ల్లో తమకు వస్తున్న స్పందన చూస్తుంటే కచ్చితంగా ఈ సారి టిడిపికి భారీ విజయం ఖాయమనిపిస్తోందన్నారు. పరిటాల సునీతమ్మను గెలిపించుకో వాలనే పట్టుదల ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందన్నారు. గతంలో జరిగిన తప్పు మరోసారి జరగనివ్వమని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ సారి రాప్తాడులో కచ్చితంగా టిడిపి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీసత్యసాయి జిల్లాలో పోలైన 6,370 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

శ్రీసత్యసాయిజిల్లా, మే 08, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా హిందూపురం పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం 6,370 ఓట్లు పోలైనట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. వీటిలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో 3028 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 156-మడకశిర నియోజకవర్గంలో 370 మంది, 157-హిందూపురంలో 514 మంది, 158పెనుకొండ నియోజకవర్గంలో 459 మంది, 159 -పుట్టపర్తిలో 417 మంది, 160-ధర్మవరంలో 519 మంది, 161 కదిరిలో 535 మంది, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన 528 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలియజేశారు. అలాగే జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఎస్‌పి కార్యాలయం నందు మడకశిర నియోజకవర్గంకు సంబంధించి ఎస్‌పి కార్యాలయంలో 31, ఎస్‌డబ్ల్యూబిహెచ్‌లో 23, హిందూపురం ఎస్‌పి కార్యాలయం 34, ఎస్‌డబ్ల్యూబిహెచ్‌లో 52, 158 పెనుకొండ ఎస్‌పి కార్యాలయంలో 49, ఎస్‌డబ్ల్యూబిహెచ్ 38, 159-పుట్టపర్తి ఎస్‌పి కార్యాలయం 59, ఎస్‌డబ్ల్యూబిహెఛ 91 మొత్తం, 160-ధర్మవరం ఎస్‌పి కార్యాలయం 77, ఎస్‌డబ్ల్యూ ్యబిహెచ్ 46, 161-కదరి ఎస్‌పి కార్యాలయం 35, ఎస్‌డబ్ల్యూబిహెచ్ 73, ఇతర జిల్లాల వారు ఎస్‌పి కార్యాలయం 138, ఎస్‌డబ్ల్యూబిహెచ్ 90 పోస్ట్ల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నట్లు తెలియజేశారు. మొత్తం 836 ఓట్లు పోలైనట్లు తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా 1,279 ఓట్లు పోల్

పుట్టపర్తి రూరల్ మే 08 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియం బుధవారం అధికారులు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొనే పోలీసు, పాత్రికేయులు, ఆర్టీసి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందుపురం నియోజకవర్గాల పరిధిలో 1279 ఓట్లు పోలయ్యాయి. పుట్టపర్తిలో 206, ధర్మవరం 186, పెనుకొండ 135, హిందుపురం 119, కదిరి 162, మడకశిర 80, ఇతర జిల్లా ఓటర్లు 391 ఓట్లు వేశారు. జిల్లా పోలీసు కార్యలయంలో 423 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఎనుములపల్లి బాయ్స్ హస్టల్‌లో 413 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించారు.



పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తున్న పాత్రికేయులు

## లేపాక్షికి రానున్న కర్ణటక హైకోర్టు జడ్జి.

పుట్టపర్తి రూరల్ మే 08 ప్రభాతవార్త

కర్ణటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జి బసవరాజ ఆదివారం లేపాక్షికి రానున్నారు. న్యాయమూర్తి తన కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం అనంతపురం నుండి రొడ్డు మార్గాన లేపాక్షి ఆలయాన్ని చేరుకుం టారు. వీరభద్రస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోని అనంతరం లేపాక్షిలోని చారిత్రాత్మక ఆలయాలను సందర్శిస్తారు. మధ్యాహ్న భోజనం అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గానా పావగడలోని శనిమహాత్ముని దేవాలయాన్ని దర్శించుకుంటారు. పావగడ నుండి రోడ్డు మార్గానా నాగలమడకలోని శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. దర్శన అనంతరం హిరియూర్‌లోని ప్రభుత్వ అతిధి గృహంలో విశ్రాంతి తీసుకుని రాత్రికి బెంగుళూరుకు రొడ్డు మార్గాన వెళ్ళనున్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబునే బురిడి కొట్టించిన గుమ్మనూరు జయరాం

మొదటిపేజి తరువాయి... తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అందుకనే స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు గుంతకల్లు గంజాయి వనంగా మారకముందే గుంతకల్ నియోజకవర్గం కాపాడుకోవాలని ఇష్టం లేకపోయినా వైసీపీలోకి చేరుతున్నారు అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ప్రచారంలో చందాలు వేసుకుని టిడిపి కార్యకర్తలు ఖర్చు పెడుతుంటే గుమ్మనూరు జయరాం మాత్రం ఖర్చుకు వెనుకాడుతూన్నరని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కుటుంబ సభ్యులకే పెత్తనం కట్టపెట్టడం గుమ్మనూరు జయరాం కమ్యునిటీకే ప్రాధాన్యత ఇవ్వడంపై కొందరు సీనియర్ నేతలు ఎన్నికలప్రచారానికి పూర్తిగా దూరంగా ఉన్నారు. ఈసారి గుమ్మనూరు జయరాం గుంతకల్లులో గెలవడం కష్టమే అని తెలుగు తమ్ముళ్లు ఆవేదన. గుమ్మనూరు జయరాంపై వ్యతిరేకతతో పార్లమెంట్ అభ్యర్థిపై ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎన్నికలవేళ మరింత అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి... డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్చలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పకడ్బంధీగా చేపడుతున్నామన్నారు. అభ్యర్థుల ఖర్చు వివరాలు తనిఖీ చేసి మొదటి కార్యక్రమాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్వహించారని, మిగిలిన రెండుమార్లు అభ్యర్థుల ఖర్చు వివరాలను తనిఖీ చేసే కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం, డబ్బు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి మాట్లాడుతూ జిల్లా ప్రొఫైల్, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మెకానిజం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, అకౌంటింగ్ టీం, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, ఎస్ఎస్‌టిలు, సీజర్స్ రిపోర్ట్, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్, ఎంసిఎంసి, ఎక్స్పెండిచర్ సెన్సిటివ్ నియోజకవర్గాలు, అబ్జర్వర్ల తనిఖీలు, పోలింగ్‌కు చివరి 72 గంటల స్ట్రాటజీ, తదితర అంశాలపై వివరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగమ్ పరిశీలించారు. ఈ సమీక్షలో అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధి ంచిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్‌అగర్వాల్, అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్, మడకశిర, హిందూపురం, పెనుకొండ ఎన్నికల వ్యయ పరిశీలకుఉలు బి.వినాయక్, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఎన్నికల వ్యయ పరిశీలకుఉలు రిథమ్‌బద్ద, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, నోడల్ అధికారులు అరుణకుమారి, భాస్కర్, గురుస్వామిశెట్టి, సత్యరాజ్, కృష్ణానాయక్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగమ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## పారదర్శక ఎన్నికలు నిర్వహణలో సూక్ష్మపరిశీలకుల పాత్ర కీలకం

మొదటిపేజి తరువాయి... అందించాలని, ముందస్తు ప్రణాళికలతో పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమైన సమస్యలు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చ న్నారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, త్రాగునీరు, విద్యుత్ తదితర సందుపాయాలు, ఈవిఎం వివి పాట్స్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, నిర్వహణను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కమీషన్ నియమనిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, ఈ నెల 12వ తేదిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ చిత్రీకరణ ఉంటుందని, ఎన్నికల పోలింగ్ సరళి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ ఉంటుందని, సాధారణ ఎన్నికల పరిశీలకులు వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల్లోకి ఫోటో, వీడియో గ్రాఫ్స్, సెల్ఫీలు నిషేధమని, మాక్ పోలింగ్ నుండి పోలింగ్ ముగింపు వరకు నిర్వహించాల్సి న ప్రక్రియపై సాధారణ పరిశీలకులు, అబ్జర్వర్లకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, పోలింగ్ రోజున ఓటింగ్ ప్రకియకు ఎటువంటి ఇబ్బందిలేకుండా అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్‌లో ఉండాలని, ముఖ్య మైన అంశాలను అనుబంధం-1లో ఇచ్చిన ఫార్మట్‌లో క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మాక్‌పోల్‌ను జాగ్రత్తగా చేపట్టాలని, సర్టిఫికేట్‌పై ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ఏజెంట్లు, పోలింగ్‌అధికారులు ఖచ్చితంగా సంతకం చేయాలని సూచించారు. ఎలక్షన్ కమీషన్ మార్గదర్శ కాలకు అనుగుణంగా ఓటర్లను సరిగ్గా గుర్తించడం, గైర్హాజరైన, మారిన, చనిపోయిన ఓటరు జాబితా గర్తింపు తదితర అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, రిజిస్టర్ ఫారం 17-ఎలో వివారల నమోదు, ఓటింగ్ గోప్యత, పోలింగ్ ఏజెంటర్ల ప్రవర్తన ఫిర్యాదులు తదితర అంశాలపై దృష్టిసారించాలన్నారు. అంతకుమునుపు మాస్టర్ ట్రైనర్లు అబ్జర్వర్ విధివిధానాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈవిఎం, వివిపాట్‌లపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. అలాగే విధులు నిర్వహిస్తున్న మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిన నేపథ్యంలో సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా అరామం ఫంక్షన్ హాల్‌లోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

## ఎన్నికల వేళ టిడిపి రాష్ట్ర పరిశీలకులు హనుమంతరాయచౌదరితో మంతనాలు

మొదటిపేజి తరువాయి... ఇవ్వకపోయిన వైనంలో ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడుతో పాటు, సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, అయన కుటుంబీకులకు టిక్కెట్టు రాకపోవడం పాఠకులకు విదితమే. ప్రముఖ కాంట్రాక్టర్, గతంలో రెండు సార్లు టిక్కెట్టు ప్రకటించినా ఇవ్వలేక పోయిన అమిలినేని సురేంద్రబాబుకు కళ్యాణదుర్గం అభ్యర్థిగా ఎంపిక చేసిన పరిస్థితులు కూడా పాఠకులకు తెలిసిందే. అయితే ఈ టిక్కెట్టు కేటాయింపును ఉమా-ఉన్నం వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా పార్టీ అధినేత ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా, బలమైన బిసి సాజాజికవర్గానికి చెందిన తలారి రంగయ్యతో పోటీ పడాల్సి న సందర్భంలో వ్యూహాత్మకంగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబుకు టిక్కెట్టు ఇవ్వడం పార్టీలోని మెజారిటీ నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు. ఈ నేపథ్యంలో ఇంతకాలంలో పార్టీని నడిపిన నాయకుల వెంటనడచిన పార్టీ క్యాడరంతా ఒక్కొక్కరుగా అమిలినేని చెంత చేరిపోయారు. ఈ నేపథ్యంలో హనుమంతరాయచౌదరి ఒంటరి అయిపోగా, ఉమామహేశ్వరనాయుడు వైకాపాలో చేరిపోయారు. అయితే టిడిపిలో ఒక సీనియర్ నాయకుడు సూచన మేరకు సుదీర్ఘ కాలం పార్టీ కోసం పనిచేసిన హనుమంతరాయచౌదరి సేవలను పార్టీ కోసం వినియోగించుకోవడంతో పాటు అయనను గౌరవించాలనే సూచన మేరకు అమిలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గంకు వచ్చిన కొత్తలోనే హనుమంతరాయచౌదరి స్వగ్రామం ఎర్రంపల్లి గ్రామానికి వెళ్లి హనుమంతరాయచౌదరి కాళ్లకు నమస్కరించి, తనను కొడుకుగా భావించి అశీర్వదించాలని అభ్యర్థించారు. అయితే చంద్రబాబుతో అమితుమీ తేల్చుకున్నాకే స్పందిస్తానని హనుమంతరాయచౌదరి స్పష్టం చేసారు. అనంతరం కళ్యాణదుర్గంలో అమిలినేని పట్ల అయన కళ్యాణదుర్గం అభివృద్ధి పట్ల ఇచ్చిన హామీల పట్ల అకర్షితులైన పార్టీ క్యాడర్‌తో పాటు ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలు కూడా మద్దతు పలకడంతో పార్టీని తన సొంత వ్యూహంతో అమిలినేని చక్రం తిప్పారు. దీంతో పార్టీలో పట్టుచిక్కడంతో వెనుతిరిగి చూడకుండా తన వెంటనడుస్తున్న స్థానిక టిడిపి సీనియర్లతో పాటు అందరినీ కలుపుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసారు. అమిలినేని భార్య, పిల్లలు, మేనల్లులు, కుటుంభ సభ్యులందరూ ప్రచారంలో దూసుకుపోయారు. అందరి అభిమానాన్ని చూరగొన్న అమిలినేని తన గెలుపుపై ధీమాగా ఉన్నారు. మెజారిటీ కూడా ఊహించినంతగా ఉండబోతుందనే పరిస్థితులను తన చాకచక్యంతో, మించితనంతో సృష్టించుకున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టానం సూచనల మేరకు వచ్చిన ప్రతినిదులు హనుమంతరాయచౌదరితో మంతనాలు జరిపినా సయోధ్యకు సాధ్యం కాలేకపోవడానికి విశేషమేమిటంటే మరో వారం రోజుల్లో పోలింగ్ జరుగుతున్న సందర్భంలో హనుమంతరాయచౌదరి వచ్చి తన గెలుపుకు పనిచేసినట్లుగా ప్రచారం చేసుకునే పరిస్థితులను పార్టీలో ఎవరూ స్వాగతించడం లేదని తెలుస్తోంది. దీనికితోడు ఉన్నం-ఉమా వర్గాలతో నడచిన నాయకులు, కార్యకర్తలు మరలా వారి ప్రమేయాన్ని వ్యతిరేకిస్తున్నట్లుగా కూడా తెలుస్తోంది. కొత్త ఒరవడితో. ఉత్సాహంగా కొత్త నాయకత్వంతో సాగుతున్న తెలుగుదేశం పార్టీలో పాత నాయకుల రాకతో మరలా కొత్త సీసాలో పాత సారా లాగ పాతపద్దతులు పునరావృతం అవుతాయనే పరిస్థితుల నడుమ హనుమంతరాయచౌదరి పునః ప్రవేశాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది. కాగా ఇటీవలే హనుమంతరాయచౌదరి కుటుంబానికి ప్రాధాన్యత ఇచ్చి తనయుడు ఉన్నం మారుతిచౌదరికి రాష్ట్ర అధికారప్రతినిధి పదవి ఇచ్చినా అయన స్థానిక అభ్యర్థిని కలసి సంఘీభావం ప్రకటించకపోవడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. ఈ పరిస్థితుల నడుమ టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ముగింపు సందర్భంలో ఉన్నంను అహ్వానించేందుకు అంత సుముఖంగా కూడా లేనట్లు తెలుస్తోంది.

## పెనుకొండలో విజేత అయ్యేదెవరో..

మొదటిపేజి తరువాయి... అనుకూలంగాఉందని టిడిపి అభ్యర్థి ధీమాతో ఉన్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఉషాశ్రీ చరణ్ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకెళ్తోంది. ఉషాశ్రీ చరణ్ ఆ నియోజకవర్గానికి కొత్తకావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, ఒక సామాజిక వర్గం వారు ఉషాశ్రీ చరణ్ గెలుపుకోసం గట్టి ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీలో కూడా అక్కడ జోష్ కనిపిస్తోంది. హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి శాంతమ్మకు టికెట్ ఇ వ్వడంతో ఆ సామాజిక వర్గం ఓట్లు కూడా తమకు కలిసి వస్తాయని, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీ చరణ్‌భావిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు సామాజన్య జనానికికూడా చేరాయని, ఆ ప్రభావం ఎక్కడ చూసినా కనిపిస్తోందని, నా విజయానికి డోకా లేదని ఉషాశ్రీ చరణ్ కూడా ధీమాతో ఉన్నారు. పెనుకొండ శాసనసభ స్థానం నుంచి 2014లో మాజీ ఎమ్మెల్యే పార్థసారధి (టిడిపి), శంకర్‌నారాయణ (వైసీపీ)పై 16వేల మెజార్టీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధిపై 15,600 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి అభ్యర్థుల్లో ఎవరిని ఓటర్లు గెలిపిస్తారో.. వేచిచూడాల్సిందే.

## గెలిచిన రెండుసంవత్సరాల్లో బీటీపి కాలువ,రోడ్లు పనులు పూర్తిచేస్తా అలిమినేని సురేంద్రబాబు

మొదటిపేజి తరువాయి... పంఛాయితీలకు వచ్చేనిధులను ప్రభుత్వం వాడుకొని కనీసం ప్రజల దాహం తీర్చలేని పరిస్థితికి సర్పంచ్‌లను తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం అని అన్నారు. చంద్రబాబు పాలనలో రాజధాని నిర్మించిన దానిని పక్కనపెట్టి ఇప్పటివరకు రాజదానిలో ఒక్కఇటుకతో నిర్మాణంచేపట్టలేదని అన్నారు. రైతులకు, మహిళలు అర్థికంగా ఎదగాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యంఅని అన్నారు ప్రతిఒక్కరు తెలుగుదేశంపార్టీని అశీర్వదించి అధికారంలోకి వచ్చేలా చూస్తే అటు అంధ్రా రాష్ట్రం ఇటు కళ్యాణదుర్గంకు అభివృద్ధి అంటే ఎలావుంటుందో చేసి చూపిస్తామని మే 13 జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి అశీర్వదించాలని అన్నారు.

మండలంలో ఎగ్రామానికి వెళ్ళాలన్నా సరైన రహదారి లేకుండా గడిచిన 5 సంవత్సరాలు దోచుకో దాచుకొ అన్న చందాగా పరిపాల నచేసి మకాంమార్చిన మంత్రి మంత్రికి ఓట్లుపడవన్న ఉద్దేశంతో బోయ సామాజిక వర్గంఅనిచెప్పి ప్రజలను మరోసారి మోసంచేసి కళ్యాణద్గుంలో పాగావేసి దోచుకోవాలన్న ఉద్దేశంతో 5సంవత్సరాలు ఎంపిగావుండి మంత్రికి బయపడి ఏనాడు కళ్యాణదుర్గంవైపు కన్నేత్తిచూడని రంగయ్యకు ఎంయల్ఎ టికెట్ ఇచ్చి మరోసారి ప్రజలను మోసంచేయడానికి సిద్దమైన వైసీపికి ప్రజలు బుద్దిచెప్పాల్సి న సమయం దగ్గరకు వచ్చిందని అన్నారు. ప్రజలు తెలుగుదేశంపార్టీని నన్ను ఎంయల్ఎగా గెలిపిస్తే గతం ఎనాయకుడు చేయలేని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు నేను మాటలు చేప్పను నన్నుగెలిపించి చూడండి అభివృద్ధి చేయకపోతే గ్రామాలలోకి నేనువచ్చినప్పుడు నిలదీయండి అన్నారు. అనంతరం మండంలోని పలుగ్రామాలలో వైసీపినివీడి తెలుగుదేశంపార్టీలోకి చేరినవారికి కండువాలువేసి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## అధికారుల అండ..దోపిడీ కాండ..!

మొదటిపేజి తరువాయి... వాహనాలతో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ యథేశ్చగా తవ్వకాలు సాగుతున్నాయి.

**- ఆలయ భూములా అడిగేదెవరు..?** యాడికి మండలంలోని యాడికి-చందన రోడ్డు మార్గంలోని పచ్చారుమేకలపల్లి సమీపంలో ఆంజనేయస్వామి మాన్యంగా పేర్కొంటున్న చోట యంత్రాలతో పట్టపగలే తవ్వకాలు జరుపుతున్నా అధికార యంత్రాంగం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఆలయ భూములే కదా అడిగేదెవరని అక్రమార్కులు మరీ బరితెగించి మట్టిని అందినకాడికి దోచుకుంటున్నారు. యాడికిలోని భైరవకొండ, పచ్చా రుమేకలపల్లి వద్ద నున్న ఆంజనేయస్వామి మాన్యాలు, రాయలచెర ువులో కేంద్ర ప్రభుత్వ దళాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారి స్థలాల్లో మట్టి తవ్వకాలు, తరలింపు యథేశ్చగా సాగుతున్నా చర్యలు తీసుకుంటామని బయటికి చెబుతూ లోలోపల అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. యంత్రాలు ఏర్పాటు చేసి ట్రాక్టరు మట్టి రూ. 400లు నుంచి రూ. 700 వరకు విక్రయిస్తు న్నారంటే ప్రభుత్వ యంత్రా ంగపు తీరు ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఎక్కడ మట్టి అవస రమైన ఈ అక్రమార్కులు అక్కడ వాలిపోయి ఇష్టారీతిన ఎక్కడ పడితే అక్కడ ఎడాపెడా తవ్వేస్తూ తమ జులుం ప్రదర్శిసు ్తండటం మండలంలో చర్చ నీయాంశంగా మారింది. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఇటు వైపు కన్నెత్తిచూసి తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.



ట్రాక్టర్‌లలో తరలిస్తున్న మట్టి